తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 317 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | శనివారం 30.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-

## ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ.. జైలుకు తరలింపు

- మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్టు భగీరథ్ పై ఆరోపణలు
- భగీరథ్ పై పోక్సో కేసు పెట్టిన పోలీసులు
- మూడు రోజుల పాటు భగీరథ్ ను ప్రశ్నించిన పోలీసులు



వివరాలు 2 లో..

## త్వరలో భారత్‌లో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు? ఆర్‌బీఐ చర్చలు..!

- భారీగా పెరిగిన పేపర్ కరెన్సీ ముద్రణ ఖర్చు
- సవాల్‌గా మారిన చిరిగిన నోట్ల నిర్మూలన
- పరిష్కారంగా ప్లాస్టిక్ నోట్లపై ఆర్బీఐ చర్చలు
- తక్కువ ఖర్చు, ఎక్కువ మన్నిక



వివరాలు 2 లో..

## ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- ఉద్యోగుల బకాయిలను 100 రోజుల్లో విడుదల చేస్తామని హామీ
- ఈ క్రమంలో తొలి విడతగా రూ.2 వేల కోట్ల బకాయిల విడుదల
- ఉద్యోగ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం



విజేత, హైదరాబాద్, మే 29 : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభు త్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కారు శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిల తొలి విడత మొత్తాన్ని ఇవాళ విడుదల చేశారు. ఉద్యోగుల సుదీర్ఘకాల బకాయి లను కేవలం 100 రోజుల్లో రూ.6,000 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఉద్యోగ జేఏసీ నాయకులకు స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీని నెరవేర్చే దిశగా, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, సందీప్ కుమార్ సుల్తానియా ఈరోజు తొలి విడతగా రూ. 2,000 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి కీలకమైన బకాయిలను ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. రిటైర్డ్ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిల మొత్తాన్ని క్లియర్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి మే 2025 వరకు పెండింగ్‌లో ఉన్న కమ్యూటేషన్ బకాయిలను కూడా పూర్తిగా చెల్లించారు. ముందస్తు ప్రణాళికలు, పక్కా కార్యాచరణతోనే ఇది సాధ్యమైందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఇచ్చిన మాట ప్రకారం మిగిలిన రూ. 4,000 కోట్ల బకాయిలను కూడా నిర్ణీత గడువులోగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి తమ ప్రభుత్వం శరవేగంగా కసరత్తు చేస్తోందని వెల్లడించింది. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నదనడానికి ఇది నిదర్శనమని, ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేశానికి రుతుపవనాల షాక్.. ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!



- 2026 నైరుతి రుతుపవనాలపై ఐఎండీ కీలక అంచనా
- దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదుకు అవకాశం
- ఎల్ నినో ప్రభావమే బలహీన రుతుపవనాలకు కారణమని వెల్లడి
- జూన్‌లో ఏపీ సహా పలు రాష్ట్రాల్లో పెరగనున్న వడగాడ్పుల తీవ్రత

2

## మే 31న ఆకాశంలో అరుదైన దృశ్యం



- కనువిందు చేయనున్న బ్లూ మైక్రోమూన్
- ఒకే నెలలో రెండో పౌర్ణమి
- హైదరాబాద్‌లో సాయంత్రం వీక్షించేందుకు ఉత్తమ సమయం

2

# ఒక్క ఓటు కూడా గల్లంతు కావొద్దు!

## - కాంగ్రెస్ శ్రేణులకు సీఎం రేవంత్ పిలుపు

- ఓటరు సవరణపై ఫోకస్ పెట్టండి
- దళితులు, మైనార్టీల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం
- కాంగ్రెస్ నేతలకు రేవంత్ రెడ్డి ఆదేశం



విజేత, హైదరాబాద్, మే 29 : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పూర్తి అవగాహనతో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ సవరణ వల్ల ప్రధానంగా దళితులు, మైనార్టీలు, మహిళలు, లంబాడీలు, ఆదివా సీలతో పాటు వలస కార్మికుల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనిని నివారిం చేందుకు ప్రతి నియోజకవర్గానికి ఇన్‌చార్జ్‌లను నియమించి, వారు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని నేతలను ఆదేశించారు. పక్కాగా పనిచేస్తే ఒక్క ఓటు కూడా తొలగింపునకు గురి కాకుండా కాపాడుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలకు భరోసా ఇస్తూ, నెలకు మూడు రోజులు (పది రోజులకోసారి) వారికోసమే కేటాయిస్తానని సీఎం స్పష్టం చేశారు. నాతో సహా ప్రతి ఒక్కరూ విధిగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందేనని తేల్చిచెప్పారు. గత 90 రోజుల్లో బూత్ ఎన్‌రోలర్ల కృషితో 45 లక్షల డిజిటల్ సభ్యత్వాలు పూర్తి చేశామని, అత్యధిక సభ్యత్వాలు చేయించిన వారికి రాహుల్ గాంధీ చేతుల మీదుగా సన్మానం జరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# హైదరాబాద్‌లో కోట్ల రూపాయల భూకబ్జాకు యత్నం

## - పరారీలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే: డీసీపీ

- నకిలీ పత్రాలతో గండిపేటలోని భూమి కబ్జాకు యత్నం
- ముగ్గురిని అరెస్టు చేసినట్లు వెల్లడించిన డీసీపీ
- మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నట్లు వెల్లడి
- తహసీల్దారు ఫిర్యాదుతో విషయం వెలుగు చూసిందన్న డీసీపీ



విజేత, జయశంకర్ భూపాలపల్లి, మే 29 : హైదరాబాద్ ప్రాంతంలో రూ.1,500 కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నించిన ఏపీకి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరారీలో ఉన్నారని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. డీసీపీ ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు. నకిలీ పత్రాలతో బ్రహ్మనాయుడు, మరికొందరు కలిసి గండిపేటలో భూమి కబ్జాకు ప్రయత్నించారని తెలిపారు. గండిపేట తహసీల్దారు ఫిర్యాదుతో ఈ విషయం వెలుగు చూసిందని అన్నారు. గండిపేట సర్వే నెంబర్ 18లో భూమిని కబ్జా చేసేందుకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారని డీసీపీ వెల్లడించారు. నకిలీ పత్రాలను సృష్టించిన ముగ్గురు వ్యక్తులు నిమ్మల రాజేశ్ గౌడ్, వేణుగోపాల్, సాయి కిరణ్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు. అయితే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ సర్వే నెంబర్‌లోని భూమిని క్రమబద్ధీకరించిందని తప్పుడు జీవోలు సృష్టించారని, ఇవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని అన్నారు. దీంతో అప్రమత్తమైన తహసీల్దారు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. చట్టబద్ధమైన హక్కులు లేకుండానే భూమిని విక్రయించాలని కుట్ర చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు డీసీపీ తెలిపారు. ఎకరా భూమిని రూ.3.5 కోట్లకు విక్రయించాలని నిర్ణయించుకున్నారని అన్నారు. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి బ్యాంకు పాస్ పుస్తకాలు, మొబైల్, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసు కున్నట్లు వెల్లడించారు. ఈ భూమికి సంబంధించి ఇప్పటికే డబ్బులు చేతులు మారినట్లు గుర్తించామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

# తెలంగాణలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

## - మంత్రి ఉత్తమ్

- క్షేత్రస్థాయిలో 13వేల వాహనాలు, 2 లక్షల మంది సిబ్బందితో ముమ్మరంగా సాగుతున్న ధాన్యం సేకరణ.
- రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 11,050 కోట్లు జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.
- మద్దతు ధర కోసం రూ. 49 వేల కోట్లు వెచ్చించి గత పదేళ్ల రికార్డులను అధిగమించిన ప్రస్తుత సర్కార్.
- దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు కేంద్రం కితాబు.

2



# ప్రతి ఓటును కాపాడుకోవాలి

## : మహేశ్ కుమార్ గౌడ్

- ఎస్ఐఆర్ సమయంలో అనుసరించాల్సిన తీరుపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్
- హాజరైన మీనాక్షి నటరాజన్ తదితర నేతలు
- బెంగాల్ లో 93 లక్షల ఓట్లను తొలగించారన్న మహేశ్ గౌడ్

2



# దేశానికి రుతుపవనాల షాక్..
## ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్ : ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 రుతుపవనాలకు సంబంధించి విడుదల చేసిన దీర్ఘకాలిక అంచనాల ప్రకారం, జూన్ నుం చి సెప్టెంబర్ మధ్య కాలంలో వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఈ అంచనాల్లో 4 శాతం అటూఇటూగా మార్పులు ఉండొచ్చని పేర్కొంది. దీంతో ఈసారి వర్షపాతం 'సాధారణం కంటే తక్కువ' కేటగిరీలోకి వస్తుందని, ఇది వ్యవసాయ రంగం, జలవనరులు, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ అంచనాలకు ప్రధాన కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులను ఐఎండీ పేర్కొంది. ఎల్ నినో సాధారణంగా రుతుపవన వ్యవస్థను బలహీనపరుస్తుంది. మరోవైపు, రుతుపవనాలకు మేలు చేసే ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) ప్రస్తుతం తటస్థంగా ఉందని, రుతుపవన కాలంలో కూడా అలాగే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఈ సీజన్‌లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యేందుకు 84 శాతం అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఇటీవలి సంవత్సరాలలో ఇది అత్యంత బలహీనమైన రుతుపవన సీజన్లలో ఒకటిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది.

# తెలంగాణలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు
## - మంత్రి ఉత్తమ్



విజేత, హైదరాబాద్ : ధాన్యం సేకరణకు క్షేత్రస్థాయిలో 13వేల వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 2 లక్షల మంది సిబ్బంది సేకరణలో పాల్గొంటున్నారని చెప్పారు. సేకరణ కేంద్రాలకు 20.86 కోట్ల గన్నీ బ్యాగులు పంపామన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రూ.11,050 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. “ధాన్యం సేకరణకు బిహార్, బెంగాల్ కార్మికులపై ఆధారపడి ఉన్నాం. బెంగాల్ ఎన్నికలకు కార్మికులు స్వస్థలాలకు వెళ్లి రావడం ఆలస్యమైంది. మద్దతు ధర కోసం మా ప్రభుత్వం రూ.49 వేల కోట్లు వెచ్చించగా.. గత ప్రభుత్వం రూ.10వేల కోట్లే ఇచ్చింది. ఈ విషయంలో ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. ఈ మాట కేంద్రమే చెప్పింది. గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొనుగోళ్ల కంటే ఇప్పుడు ఎక్కువ కొంటున్నాం. కేంద్ర ప్రభుత్వ విధానాలు పాటిస్తూ చెప్పిన దానికంటే అదనంగా కొనుగోలు చేశాం. దీనికోసం రూ.16,479 కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్రంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత మాది” అని ఉత్తమ్ తెలిపారు.

# ప్రతి ఓటును కాపాడుకోవాలి - మహేశ్ కుమార్ గౌడ్

విజేత, హైదరాబాద్ : దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మిగిలిపోయిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియను ఈసీ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియ సమయంలో అనుసరించాల్సిన తీరుపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తమ నేతలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గాంధీ భవన్ ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ మాస్టర్ ట్రైనీలకు ఏఐసీసీ శిక్షణ విభాగానికి సంబంధించిన సౌరభ్, అనూష, నిశాంత్ శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రైనీలు రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో బీఎల్ఏలకు శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సంఘటన్ సృజన్ అభియాన్ ప్రక్రియను పకడ్బందీగా చేశామని వెల్లడించారు. జిల్లా కమిటీలు, మండల కమిటీలు దాదాపు పూర్తి చేశామని చెప్పారు. పశ్చిమబెంగాల్ లో 93 లక్షల ఓట్లను తొలగించారని.. బీజేపీ చేసిన కుట్రలతో అక్కడ ప్రభుత్వమే మారిపోయిందని మండిపడ్డారు. తెలంగాణలో అలాంటి కుట్రలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు.

# పవన్ ఒక ప్యాకేజ్ స్టార్.. జగన్ ఎక్కువ ఇస్తే అటు వెళతారు
## - కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



విజేత, జడ్చర్ల : ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్‌ను ఒక 'ప్యాకేజ్ స్టార్' అని అభివర్ణిస్తూ, భవిష్యత్తులో వైఎస్ జగన్ ఎక్కువ ప్యాకేజీ ఇస్తే ఆయనకు మద్దతు ఇవ్వడానికి కూడా వెనుకాడరని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా కలకలం రేపుతున్నాయి. ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌ను విమర్శించే స్థాయి, అర్హత పవన్ కల్యాణ్‌కు లేవని అనిరుధ్ రెడ్డి అన్నారు. "దమ్ముంటే తెలంగాణకు వచ్చి ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేయండి. ఆయన ఇంటి ముందు నేను అడ్డుగా నిలబడతా" అంటూ పవన్‌కు బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణ బిడ్డల జోలికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరైనా రావాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, అవసరమైతే మళ్లీ ‘గో బ్యాక్ ఆంధ్ర’ ఉద్యమం మొదలవుతుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏపీ రాజకీయ నేతల తీరుపై ఆయన మండిపడ్డారు. "మీరంతా ఉండేది హైదరాబాద్‌లో, ఆస్తులు సంపాదించుకునేది ఇక్కడే. మరి అన్ని వేల కోట్లు పెట్టి అమరావతిని ఎందుకు కట్టుకుంటున్నారు?" అని ప్రశ్నించారు. రాజకీయాల కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చ గొట్టడం సరికాదని, తెలంగాణ ప్రజలను తక్కువ చేసి మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు... 'ఈగిల్ టీమ్' పేరిట విధులు



విజేత, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం, సమాజం లో మార్పునకు నాంది పలుకుతోంది. హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగా లు కల్పించి, వారి జీవితాల్లో కొత్త వెలుగు లు నింపింది. ఈ చొరవ ద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని అందించి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగస్వాము లను చేసింది. ఈ బృందంలో 11 మంది ట్రాన్స్ మహిళలు, ఐదుగురు ట్రాన్స్ పురు షులు ఉన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూముల పై అక్రమ కట్టడాలను తొలగించడంలో వీరు చురుగ్గా పాల్గొంటున్నారు. కబ్జాదా రులు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా భయపడకుండా, నిర్భయంగా తమ విధుల ను నిర్వర్తిస్తున్నారు. వీరిని 'హైడ్రా ఈగిల్ టీమ్'గా పిలుస్తున్నారు. ఈ ఉద్యోగం తమకు కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, జీవితానికి కొత్త గుర్తింపును, ఆత్మగౌరవాన్ని ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా యూనిఫాం ధరించి విధులకు హాజరవడం తమకు ఎంతో గర్వకారణమని చెబుతున్నారు. ఇటీవల సంగా రెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలా పూర్‌లో 862 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని, మాదాపూర్‌లోని ఎదులకుంట చెరువును కబ్జాదారుల బారి నుంచి కాపా డటంలో ఈ బృందం కీలక పాత్ర పోషించింది. కబ్జాల తొలగింపు సమయంలో ప్రజలకు నచ్చజెప్పడం, మహిళలతో మాట్లాడి ఉద్రిక్తతలు తగ్గించడం, అధికారులు – ప్రజల మధ్య సమన్వయం చేయడంలో వీరు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తున్నా రని హైడ్రా అధికారులు తెలిపారు.

# ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ..
## జైలుకు తరలింపు

మొదటిపేజీ తరువాయి..
మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారు బండి భగీరథ్ పోలీసు కస్టడీ ముగిసింది. భగీరథ్ ను పోలీసులు మూడు రోజుల పాటు విచారించారు. విచారణ ముగియడంతో భగీరథ్ ను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ కేసు ప్రత్యేక విచారణాధికారి, కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో పోలీసులు భగీరథ్ ను విచారించారు. సీన్ రీకన్స్ట్రక్షన్ చేసేందుకు మొయినాబాద్ ఫామ్ హౌస్ కు కూడా ఆయనను తీసుకెళ్లారు. డిసెంబర్ 31న బాధితురాలిని భగీరథ్ తన స్నేహితులతో కలిసి ఫామ్ హౌస్ కి తీసుకెళ్లి అఘాయిత్యం చేసినట్టు ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అయితే పోలీసు విచారణలో పలు ప్రశ్నలకు భగీరథ్ సమాధానాలు చెప్పకుండా మౌనంగా ఉన్నట్టు సమాచారం.

# త్వరలో భారత్‌లో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు?

మొదటిపేజీ తరువాయి.. దేశంలో త్వరలోనే ప్లాస్టిక్ (పాలిమర్) కరెన్సీ నోట్లు చలామణిలోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. నగదుకు డిమాండ్ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ‘రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా’ (ఆర్‌బీఐ) ఈ దిశగా అడుగులు వేస్తోంది. ఇటీవల పట్నా, ముంబై నగరాల్లో జరిగిన బోర్డు సమావేశాల్లో ప్లాస్టిక్ నోట్లపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ప్రస్తుతం వాడుతున్న కాగితపు నోట్లతో పోలిస్తే వాటి ముద్రణ ఖర్చు తక్కువగా ఉండటం, ఎక్కువ కాలం మన్నడమే ఇందుకు కారణం. గత ఆర్థిక సంవత్సరంలో కరెన్సీ నోట్ల ముద్రణ కోసం ఆర్‌బీఐ ఏకంగా రూ.6,372.8 కోట్లు ఖర్చు చేసింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది చాలా పెరిగింది. కొత్తగా తీసుకురాబోయే ప్లాస్టిక్ నోట్లను సులభంగా విత్‌డ్రా చేసుకునేలా ఏటీఎం యంత్రాల్లోనూ అవసరమైన సాంకేతిక మార్పులు చేయనున్నారు. ఇందుకోసం త్వరలోనే దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ప్లాస్టిక్ నోట్లను విడుదల చేసేందుకు ఆర్‌బీఐ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. డిజిటల్ చెల్లింపులు పెరుగుతున్నా మార్కెట్లో నగదు చలామణి రికార్డు స్థాయిలో రూ.42.86 లక్షల కోట్లకు చేరింది. మార్కెట్లో పాడైపోయిన, చిరిగిపోయిన నోట్లను సేకరించి వాటిని నిర్మూలించడం ఆర్‌బీఐకి సవాలుగా మారింది. గత ఏడాదిలోనే సుమారు 23.8 బిలియన్ల పాత నోట్లను వెనక్కి తీసుకుంది. ఇందులో ఎక్కువగా రూ.500, రూ.100 నోట్లే ఉన్నాయి. ప్లాస్టిక్ నోట్లు వస్తే ఈ సమస్య చాలా వరకు తగ్గుతుంది. గతంలో 2012లో యూపీఏ ప్రభుత్వం ఐదు నగరాల్లో రూ.10 ప్లాస్టిక్ నోట్లను ప్రయోగాత్మకంగా తీసుకురావాలని చూసినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ అప్పట్లో ఆగిపోయింది. కానీ ఇప్పుడు పూర్తి స్థాయి సాంకేతికత అందుబాటులోకి రావడంతో ఆర్‌బీఐ ఈ నిర్ణయాన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది.

# మే 31న ఆకాశంలో అరుదైన దృశ్యం..

మొదటిపేజీ తరువాయి.. హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశవ్యాప్తంగా ఖగోళ ప్రియులు మే 31న ఒక అరుదైన దృశ్యాన్ని వీక్షించబోతున్నారు. ఆ రోజు ఆకాశంలో 'బ్లూ మైక్రోమూన్' కనువిందు చేయనుంది. ఒకే నెలలో రెండోసారి పౌర్ణమి రావడం, అదే సమయంలో ఈ ఏడాదిలోనే చంద్రుడు అత్యంత చిన్నగా కనిపించనుండటం దీని ప్రత్యేకత. 2026 మే నెలలో రెండు పౌర్ణములు సంభవిస్తున్నాయి. మొదటి పౌర్ణమి మే 1న రాగా, రెండోది మే 31న రానుంది. సాధారణంగా ఒకే క్యాలెండర్ నెలలో రెండోసారి వచ్చే పౌర్ణమిని 'బ్లూ మూన్' అని పిలుస్తారు. అలాగే, మే 31న చంద్రుడు భూమికి అత్యంత దూరంలో (అపోజీ) ఉండనున్నందున దీనిని 'మైక్రోమూన్' అని కూడా అంటున్నారు. ఇలా బ్లూ మూన్, మైక్రోమూన్ రెండూ ఒకేసారి రావడం చాలా అరుదు. ఈ బ్లూ మైక్రోమూన్ సాధారణ పౌర్ణమి చంద్రుడి కంటే 6–7 శాతం చిన్నగా, కొంచెం తక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తుంది. అయితే, పేరులో 'బ్లూ' ఉన్నప్పటికీ చంద్రుడు నీలం రంగులో కనిపించడు. ఇది కేవలం ఒక ఖగోళ నామకరణం మాత్రమేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. హైదరాబాద్‌లో మే 31న సాయంత్రం 6:30 నుంచి 7:30 గంటల మధ్య తూర్పు వైపు ఆకాశంలో దీన్ని స్పష్టంగా చూడవచ్చు. వాతావరణం అనుకూలిస్తే ఎలాంటి ప్రత్యేక పరికరాలు లేకుండానే కళ్లతో ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చు. ఈ సమయంలో చంద్రుడు స్కార్పియస్ రాశిలోని ప్రకాశవంతమైన అంటారిస్ నక్షత్రానికి సమీపంలో కనిపిస్తాడు.

# సంక్షేమ పథకాలకు కూడా డిజిటల్ కరెన్సీ - ఆర్బీఐ యోచన




విజేత, హైదరాబాద్ : డిజిటల్ కరెన్సీని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిటైల్ రంగానికి కూడా విస్తరించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యోచిస్తోంది. డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తృతం చేయనున్నట్లు ఆర్బీఐ తన వార్షిక నివేదికలో పొందుపరిచింది. ఈ క్రమంలో డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టును మరింత విస్తరించనుంది. 2025–26 ఆర్థిక సంవత్సరాలలో గుజరాత్, పుదుచ్చేరి, చండీగఢ్‌లలో నగదు బదిలీ పథకాల కింద డిజిటల్ కరెన్సీని ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు ఆర్బీఐ తెలిపింది. రేషన్ లబ్ధిదారులకు కూడా ఆహార సబ్సిడీని సీబీడీసీ ద్వారా అందించారు. లబ్ధిదారులకు అందిన నిధులను రేషన్ షాపులు, ఎంపిక చేసిన వ్యాపారుల వద్ద వస్తువుల కొనుగోలుకు మాత్రమే ఉపయోగించేలా చూశారు. దీనిని మరింత విస్తరించాలని ఆర్బీఐ భావిస్తోంది. ఇకముందు సీబీడీసీ పైలట్ ప్రాజెక్టులో మరింత మందిని భాగస్వాములుగా చేయాలని భావిస్తున్నట్లు ఆర్బీఐ తన నివేదికలో పేర్కొంది.

విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# రాజకీయ బెదిరింపులకు భయపడం

- ఈడి దాడులతో సిపిఎం నాయకత్వాన్ని బలహీనపరచలేరు
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్



విజేత, వికారాబాద్ ప్రతినిధి : రాజకీయ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని,చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను అడ్డుపెట్టుకొని సిపిఎం నాయకత్వాన్ని బలహీనపరచలేరని, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ పై ఈడి దాడులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.కేరళలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి,కాంగ్రెస్ కలయికతో కేరళ మాజీ ముఖ్యమంత్రి పినర్రై విజయన్ పై చట్టబద్ధ, రాజ్యాంగబద్ధ సంస్థలను అడ్డం పెట్టుకొని దాడులు చేయడం ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని అన్నారు. రాష్ట్రానికి 15 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసి,నీతి వంతమైన, ఆదర్శవంతమైన పాలన అందించిన వ్యక్తిపై ఉద్దేశ పూర్వకంగా అవమానపరచడానికి ఆయనతో పాటు కుటుంబ సభ్యులపై ఏకకాలంలో ఈడి దాడులు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఈడి చెబుతున్న ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులు సమర్థనీయం కాదని విమర్శించారు.ప్రస్తుత పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి లక్షల కోట్ల రూపాయల కుంభకోణం చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అవినీతిపరులు, అక్రమార్కులు బిజెపిలో చేరగానే పునీతులు అవుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, దేశం కోసం పోరాడుతున్న వారు మాత్రం బిజెపి వారి దృష్టిలో అవినీతిపరులవుతున్నారని విమర్శించారు. తమ రాజకీయ ప్రత్యర్థులైన అరవింద్ కేజ్రీవాల్, శిబు సొరేన్,మనీష్ సిసోడియా, వంటి వారిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక వారిపై కూడా అక్రమ కేసులు బనాయించి కక్ష సాధింపులకు దిగిందని విమర్శించారు. సమగ్ర విచారణ జరిగిన తర్వాత, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, కేవలం రాజకీయ ప్రతీకారంతో బిజెపి, కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రభుత్వం చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థల దుర్వినియోగాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పినరయి విజయన్ కూతురుకు సంబంధించినటువంటి కంపెనీ వ్యవహారంలో పినరై విజయన్ కు ఎలాంటి సంబంధం లేదని గతంలో కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా బిజెపి, కాంగ్రెస్ కలిసి ఈ దాడులు చేయించడం సరైనది కాదని అన్నారు. రాజకీయ వేధింపుల ద్వారా, సిపిఎం నాయకత్వాన్ని అక్రమ కేసులలో ఇరికించడం ద్వారానో బలహీనపరచలేదని ప్రజా ఉద్యమాలు నిర్మించి లౌకిక ప్రజాస్వామ్య శక్తుల ద్వారా బలపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సిపిఎం జిల్లా కమిటీ సతీష్, జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి, లక్ష్మయ్య, రమేష్, కుమార్ బాలరాజు గోపాల్, చందు, రత్నం, కిషన్ నాయక్, రాజు, వెంకటయ్య, ఆయుబు ఖాన్ దస్తగిరి శ్రీనివాస్ డేవిడ్, వసంత్, రాఘవేందర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ రైతులకు న్యాయం చేయాలి

- తీవ్ర ఆందోళనలో ఉన్న సుమారు 160 మంది రైతులు.
- ప్రూట్ మార్కెట్ భూముల విషయంలో కలెక్టర్‌కు వినతి చేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి.



విజేత, ఇబ్రహీంపట్నం : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని కోహెడ లో ప్రతిపాదిత ప్రూట్ మార్కెట్ నిర్మాణం నేపథ్యంలో భూములు కోల్పోతున్న రైతుల తరఫున రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులతో పాటు కలెక్టర్ని కలిసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం ప్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం ఇప్పటికే కేటాయించిన భూమిని పక్కనబెట్టి, ప్రస్తుతం సర్వే నం. 167/1లో సుమారు 264 ఎకరాల భూమిని తీసుకుంటున్న సందర్భంగా.. ఈ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సుమారు 160 మంది రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న రైతుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా సరైన నష్టపరిహారం అందించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరారు. అదేవిధంగా, వచ్చే నెల 03వ తేదీన ప్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన జరగనున్నట్లు సమాచారం ఉన్నందున, ఆలోపు ఈ పేద రైతుల జీవన భద్రతను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోరారు. అలాగే, సమస్యపై ప్రశ్నిస్తున్న అమాయక రైతులపై అరెస్టులు, బెదిరింపులు, దాడుల వంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ప్రతి నెల 25న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

**- మేడ్చల్ అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్**




విజేత మేడ్చల్ ప్రతినిధి, మే 29 : ప్రతి నెల 25వ తేదిన జిల్లాలోని తహిసీల్దార్లు అందరు సివిల్ రైట్స్ డేను తప్పకుండా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహమ్మద్ తాహిసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరం లో ఏర్పాటుచేసిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి ఫైజన్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు 2బి హెచ్ కె ఇళ్ళు కేటాయించేందుకు నిర్ణయం తీసుకోవడం గర్వకారణమన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి కులధ్రువీకరణ పత్రాలను తొందరగా జారిచేయాలన్నారు. పోలీస్ శాఖ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. సఫయ్ కర్మచారిలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటుచేయాలనీ అన్నారు. వారికీ పి పి ఈ కిట్లు, ప్రొటెక్షన్ కిట్లు అందచేసేందుకు మున్సిపల్ కమీషనర్లు, జోనల్ కమీషనర్లు చొరవ తీసుకోవాలని ఇందుకుగాను జిల్లా కలెక్టర్ ద్వారా లేఖలు అందిస్తామని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్ పేర్కొన్నారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే పౌర హక్కుల రక్షణ చట్టం, అట్రాసిటీ నివారణ చట్టా లను అధికారులు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ వో. మాలతీ, ఆర్ డీ వోలు రాజేష్ కుమార్, శ్యాంప్రసాద్. జిల్లాకు చెందిన పోలీస్ ఉన్నతా ధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతులు పండించిన పంటను ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సరపు శ్రీనివాస్ గుప్తా



విజేత, వికారాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వికారాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సరపు శ్రీనివాస్ గుప్తా అన్నారు. శుక్రవారం టిఆర్పి వికారాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సరపు శ్రీనివాస్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయని పక్షంలో పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తడిచిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు. రైతులకు వెంటనే మిగిలిన రైతు భరోసా నిధులు వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు.

# మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి



విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నేడు అనగా శనివారం మంచాల మండలంలోని పలు గ్రామాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవా లు చేస్తారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి గాంధీభవన్ లో అత్యవసర సమావేశం ఉన్నం దున ఉదయం ఉన్న కార్యక్ర మం సమయాన్ని మధ్యాహ్నానికి మార్చడం జరిగింది. మధ్యా హ్నం 3:00 గంటలకు జాపాల గ్రామం, 3:30 గంటలకు రంగాపూర్, 4:00 గంటలకు బీదేడు, 4:30 గంటలకు దాత్ పల్లి, సాయంత్రం 5:30 గంటలకు ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో (ప్రజా భవన్)లో మంచాల మండలం లోని 53 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారు. కాబట్టి ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి తెలిపారు.

# ఐకెపి వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన



విజేత, తాండూరు : బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలోని విధులు నిర్వహిస్తున్న గ్రామ సంఘాల వివో ఏలా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. వివో ఏల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సుమారు 12 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా మండల సమైక్య భవనం ముందు, ప్లేకార్డు పట్టుకొని మా సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు వేతనాలు సేవ పరిరక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వము సానుకూలంగా స్పందించాలని వివోల ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివోల మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్, బుగ్గోజి, సాయిలు వెంకటేష్ రేణుక, కవిత చిత్ర రాధిక మౌనిక భాగ్యమ్మ జయమ్మ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వివోలు తదితరులు పాల్గొన్నారు.

విజేత వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

# వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సు.. ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి

విజేత, కరీంనగర్ : వేములవాడ రూరల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం పై కార్యకర్తలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి గోపాటి సురేంద్ర రావు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న బోగస్ ఓట్లను గుర్తించి వాటిని తీసే విధంగా బూత్ అధ్యక్షులు ప్రతి ఒక బీజేపీ కార్యకర్త పని చేయాలని తెలిపారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ వేములవాడ రూరల్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దారు గారి కార్యాలయన్నీ ముట్టడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు విషయమై తాసిల్దారు గారికి వినతి పత్రం ఇచ్చి 10 రోజులు పూర్తవుతున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని లేనియెడల రాబోయే రోజులు బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు జంకె మధు సండే సారి మల్లికార్జున్ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి పరశురాములు మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య నల్ల వెంకట రెడ్డి లింగంపల్లి కిషోర్ జంగం వంశీ సామోజి గౌతమ్ కొత్తపల్లిగంగాధర్ సారా నర్సయ్య లింగంపల్లి రాజు లింగంపల్లి రవీందర్ నేదురి లక్ష్మణ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ధర్మపురిలో గంజాయి మాదక ద్రవ్యాల పై ప్రత్యేక తనీకీలు





విజేత, కరీంనగర్ : జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసులు ప్రత్యేకతనిఖీలు చేపట్టారు సిఐ రామ నరసింహారెడ్డి ఎస్సై జి మహేష్ ఆధ్వర్యంలో కాలేజీ పరిసరాలు టిఫిన్ సెంటర్లు పాన్ షాపులు బస్టాండ్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి విక్రయాలు వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు

# కరీంనగర్ రైతులకు సావే శరణ్యమా : రైతుల ఆవేదన



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చాకలి వాని పల్లె డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రంలో నెలరోజులుగా ధాన్యం తరలించకపోవడంతో వర్షాలకు వడ్లు మొలకెత్తుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఐకెపి సెంటర్ లేక రైతుల భూముల్లోనే వడ్లు పోసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు రోహిణి కార్తె రావడంతో తక్షణమే వడ్లు తరలించాలని డిమాండ్ చేస్తూ రైతులు దూకం గ్రామపంచాయతీకి తీసుకెళ్లి నిరసన చేపట్టారు.

# చొప్పదండి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

## - మెరుగైన సేవలందించాలని సిబ్బందికి సూచన



విజేత,చొప్పదండి: జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ,ప్రోగ్రాం అధికారి డా.ఉమాశ్రీ శుక్రవారం చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పీహెచ్‌సీలోని అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఫార్మసీ స్టోర్,ల్యాబ్ డెలివరీ రూములను సందర్శించి అక్కడిఏర్పాట్లనుపరిశీలించారు. సిబ్బంది పనితీరును సమీక్షించి తదనుగుణంగా తగు సూచనలు చేశారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీకీర్తన, డాక్టర్ సురేందర్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, పర్యవేక్షకులు జి.శ్రీదేవి, జాకీర్ హుస్సేన్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి బ్రెయిన్ డెడ్

## - పలువురికి పునర్జన్మ




విజేత కరీంనగర్ ప్రతినిధి
రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన యువతి పలువురికి పునర్జన్మనిచ్చింది జగిత్యాలకు చెందిన సుప్రియ 25 ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయింది దీంతో ఆమె అవయవాలను ఆమె భర్త ప్రవీణ్ కుటుంబ సభ్యులు దానం చేశారు జీవన్దాన్ ప్రతినిధులు సేకరించిన ఈ అవయవాల ద్వారా ఐదుగురికి పైగా ప్రాణాలు నిలబెట్టారు పుట్టెడు దుఃఖంలోనూ సుప్రియ కుటుంబం చూపిన మానవత్వాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

# ఎస్ఆర్ఎస్పి కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్‌నువెంటనేపునరుద్ధరించాలి

## - బీజేవైఎం జిల్లా నాయకులు సంగ నరేష్ డిమాండ్



విజేత,చొప్పదండి : చొప్పదండి – ధర్మారం రాష్ట్ర రహదారిపై మర్లవాడ వద్ద ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ (రక్షణ గోడ) కూలిపోయి ప్రమాదకరంగా మారిందని, దానిని యుద్ధప్రాతిపదికన వెంటనే పునరుద్ధరించాలని బిజెవైయం జిల్లా నాయకులు సంగ నరేష్ డిమాండ్ చేశారు.ఈ విషయమై ఆయన శుక్రవారం సంబంధిత అధికారి ఏఈఈ నరేష్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితిని వివరించారు.ఈ సందర్భంగా సంగ నరేష్ మాట్లాడుతూ విజేత పత్రిక లో "ప్రమాదకరంగా మారిన సైడ్ వాల్ కూలిన బ్రీడ్జి"అనే శీర్షిక ద్వారా తెలిపినందుకు ప్రజలం దరికి సమస్య తెలిపారుఅని చొప్పదండి – ధర్మారం ప్రధాన రహదారి గుండా నిత్యం వేలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని. మర్లవాడ వద్ద ఉన్న కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ దెబ్బతినడం వల్ల రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాహనాలు కెనాల్‌లోకి దూసుకెళ్లి పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని, అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జ్ సైడ్ వాల్ మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు. దీనిపై ఏఈ ఈ నరేష్ సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని తెలిపారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తహసీల్దార్ల బదిలీ



Postings of certain Tahsildars – Orders – Issued.

REVENUE (SERVICES.I) DEPARTMENT

G.O.Rt.No.298 Dated:27.05.2026

***

ORDER:

The transfers & postings of the following Tahsildars are hereby notifi... temporarily with immediate effect on administrative exigencies:-

NOTIFICATION

| Sl. No | Name of Tahsildar Sarva Sri/Smt | Present working District | Posted as |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | Motiram. A | Nirmal | DRO, Mancherial |
| 2. | B. Rajeshwari | Karimnagar | DRO, Peddapalli |
| 3. | K.Y. Prasad | Peddapalli | DRO, Jagtial |
| 4. | R. Pandu | Wanaparthy | DRO, Nagarkurnool |
| 5. | V. Ravi Kumar | Khammam | DRO, Mulugu |
| 6. | J. Swamy | Medchal-Malkajgiri | DRO, Karimnagar |
| 7. | A.Pandu | Nagarkurnool | DRO, Kamareddy |
| 8. | CH.Srikanth | Jangaon | PA to Special Collector, Mahabubnagar |
| 9. | M. Sudarshan Reddy | Suryapet | SDC, LA, Unit-II, Siddipet |
| 10. | M. Ramadevi | Khammam | SDC, LA, Unit-II, Nalgonda |

విజేత కరీంనగర్ ప్రతినిధి : రాష్ట్రంలో పలువురు తహసిలారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బి రాజేశ్వరి పెద్దపల్లి డిఆర్ఓగా ఎన్ వెంకట్రెడ్డి కరీంనగర్ ఎస్డిసిగా బదిలీ అయ్యారు మేడ్చల్ నుంచి జె స్వామి కరీంనగర్ డిఆర్ఓ గా రానుండగా పెద్ద పెల్లికి చెందిన కె వై ప్రసాద్ జగిత్యాల డిఆర్ఓగా నియమితులయ్యారు ఈ బదిలీలు పరిపాలనలో భాగంగా జరిగాయి.

# ధాన్యం సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి

## ఎమ్మెల్యే ఆదేశాలతో రైస్ మిల్లులను సందర్శించిన ఏఎంసీ చైర్మన్, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం: కొత్తూరి మహేష్



విజేత,చొప్పదండి : చొప్పదండి మండలంలోని రైస్ మిల్లులను ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శుక్రవారం సందర్శించారు. ధాన్యం సరఫరా చేసే లారీలను వెంట వెంటనే ధాన్యం దించుకొని,ధాన్యం సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా సహకారం అందించాలని, ఎలాంటి కోతలు లేకుండా చూడాలని మిల్లర్లకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే సమయంలో అనవసరంగా తరుగు, కోతలు విధించవద్దని స్పష్టం చేశారు. రైతులకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం నిల్వలు, తేమ శాతం, తూకంలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, మిల్లర్లు కూడా రైతులకు అండగా నిలవాలని కోరారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షిస్తామని,పండించిన ప్రతి రైతన్నను ఆదుకుంటామని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. అన్నదాతలు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మండల రైతన్నలకు విజ్ఞప్తి చేశారు.

విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి నష్టం

## - అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు





విజేత, చిగురుమామిడి : చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో పొలంలోని వరి కొయ్యాకళ్ళను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ అధ్యక్షతన నిఘరణి సమితి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ లో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరూ పంట అవశేషాలను కాల్చకుండా నిఘరణి సమితి పర్యవేక్షణలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఒక వేళ రైతులు ప్రభుత్వ సూచనలను పాటించకుండా పర్యావరణ పరిరక్షణకు నష్టం చేకూరిస్తే ఫైన్ విధిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు కావున రైతులు అందరూ సహకరించాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ మాట్లాడుతూ రైతులు పంట అవశేషాలను కాల్చకుండా మల్చర్ శ్రేడర్లతో వాటిని భూమిలో కలపి వేస్ట్ డికంపోజర్ సింగిల్ సూపర్ పాస్ఫేట్ చల్లుకొని భూమిలో కుళ్ళిపజేసి నేల సారాన్ని పెంచుకోవాల్లనారు, పశువులకు మేతగా వినియోగించడం లేదా సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించాలని సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారి ఆకుల ప్రణయ్ మాట్లాడుతూ వరి మిగులు అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడం, గాలిలో కాలుష్యం పెరగడం, పర్యావరణానికి హాని కలగడం జరుగుతుందని వివరించారు. అలాగే మట్టిలో ఉన్న సూక్ష్మ జీవులు నశించి, భవిష్యత్తులో పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ . కుత్బుద్దీన్,ఏఈవో ప్రణయ్,పంచాయతీ సెక్రటరీ అరుణ్, నిఘరణి సమితి సభ్యులు జక్కుల బాబు,చీల లక్ష్మారెడ్డి,పచ్చిమట్ల జగన్, దొకి నరేష్,పచ్చిమట్ల మధుసూదన్ రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతుల ఆవేదన



విజేత కరీంనగర్ ప్రతినిధి : మానకొండూరు నియోజకవర్గం ఇల్లంత కుంట మండలం ఏంకాన్ పేట్ గ్రామంలో శుక్రవారం కురిసిన అకాల వర్షం కారణంగా వర్డ్లు కుప్పలు వరదలో పుట్టుకపోయి నాశనమయ్యాయి గాలికి వడ్ల కట్టలు చెల్లాచెదరయ్యాయి దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు ఐకెపి అధికారులు వెంటనే స్పందించి జోక్యం చేసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పంపిణీకి పాఠ్యపుస్తకాలు రెడీ



విజేత కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలో 674 ప్రభుత్వ విద్యాసంస్థలోని 39 వేల మంది విద్యార్థులకు జూన్ 12న పాఠ్యపుస్తకాలు అందజేయనున్నారు తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మీడియంలకు మొత్తం3,07,990 పుస్తకాలు అవసరం కాగా ఇప్పటికే 90 శాతం జిల్లాకు చేరాయని విద్యాశాఖ అధికారి తెలిపారు పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులకు పుస్తకాలను అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి

## వివో ఏల దీక్షకు బిజెపి మద్దతు



విజేత, కరీంనగర్ : బోయినపల్లిలో వివో ఉద్యోగుల నిరవధిక నిరాహార దీక్షకు బిజెపి మండల శాఖ సంఘీభావం తెలిపింది మండల అధ్యక్షులు ఎడవల్లి పరుశురాం నాయకత్వంలో నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి ఉద్యోగ భద్రత గౌరవ వేతనం పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చర్చలు జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముదారి నరసింహ చారి రాజేంద్రప్రసాద్ గంగాధర్ గౌడ్ బాలయ్య శరచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ను కలిసిన బోయినపల్లి నూతన మండల అధ్యక్షుడు



విజేత కరీంనగర్ : బోయినపల్లి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు కొమ్మనబోయిన సువిన్ యాదవ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు ఆది శ్రీనివాస్ సువీన్ యాదవ్ ను శాలువాతో సత్కరించి పార్టీని బలోపేతం చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు కుటుంబం పార్టీకి చేసిన సేవలను ఆయన ప్రశంసించారు ఈ సమావేశంలో సర్పంచ్ ఉయ్యాలా శ్రీనివాస్ ఇతర నాయకులు పాల్గొన్నారు

## కౌన్సిలర్ పద్మ భౌతిక కాయానికి కేటీఆర్ నివాళు



విజేత, కరీంనగర్ : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ గుండెపోటుతో మరణించారు ఈ వార్త తెలియగానే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి సిరిసిల్లకు వచ్చి కాసర్ల పద్మ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు కాసర్ల పద్మ 2020లో బిఆర్ఎస్ పార్టీలో చేరి మొన్నటి ఎన్నికల్లో 27వ కౌన్సిలర్ గా గెలుపొందారు ఆమె మృతి పట్ల పలువురు బిఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు

## వెలిచాలలో మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ



విజేత కరీంనగర్ : రామడుగు మండలం వెలిచాల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పివిఆర్ ఫౌండేషన్ సహకారంతో మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ చీర్ల నర్సింగరావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్రావు ఉపసర్పంచ్ ఎల్లమల్ల వసంత వి ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు ఈ శిక్షణ ద్వారా మహిళలు ఉపయోగ అవకాశాలను అంది పుచ్చు కోవాలని సర్పంచ్ ఆకాంక్షించారు వీర్ల వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



విజేత కరీంనగర్ ప్రతినిధి: హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నెప్పివేసిందని విమర్శించి ఆ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ముఖ్యంగా గర్భిణీలు పాలింతల ఆరోగ్య పరిస్థితిలపై ఆయన ఆరా తీశారు ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ ఆసుపత్రికి ఆధునిక వైద్యశాల పరికరాలను సమకూర్చడంతో సహా సరిపడ వైద్య సిబ్బందిని నియమించాలని సూచించారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం లక్ష ఆస్తి నష్టం



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం శ్రీనివాస్ నగర్ లో శుక్రవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ కారణంగా కొండల రాజవ్వ చంద్రయ్య కుటుంబానికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది కుటుంబ సభ్యులు కూలి పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో మంటలు చెలరేగి టీవీ బియ్యం సంచులు దుస్తులు సామాగ్రి పైకప్పు కట్టెలు కాలిపోయాయి స్థానికులు మంటలను అదుపు చేసినప్పటికీ అప్పటికే భారీ నష్టం జరిగింది సుమారు లక్ష వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు ఘటన స్థలాని ఫైర్ సిబ్బంది పోలీసులు అధికారులు పరిశీలించారు.

## భారీ వర్షం ఈదురుగాలుల బీభత్సం



విజేత కరీంనగర్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అనంత నగర్ భారీ గాలులు విభజన సృష్టించాయి బలమైన ఈదురుగాలునకు ఓ భారీ వృక్షం పేర్లతో సహా పెకిలించి విద్యుత్ తీగలపై కూలిపోయింది ఈ ఘటనలో విద్యుత్ స్తంభం విరిగి ట్రాన్స్ఫార్మర్ నేలకు ఈగలు అక్కడ పార్కు చేసి ఉన్న కారుపై పడ్డాయి ఘటన సమయంలో కారులో వ్యక్తి ఉన్నప్పటికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు సమాచారం అందుకున్న పోలీసులు విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## 11 రోజులుగా మోకాళ్లపై విఓఏ ల దీక్ష

### - వేతనాల పెంపునకు డిమాండ్



విజేత కరీంనగర్ : రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంత కుంట మండలంలో విఓఏ లు 11వ రోజు దీక్షను కొనసాగించారు మోకాళ్ళపై కూర్చొని నిరసన తెలిపిన వీరు తమను కనీస ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం కాకుండా తాము కోరుకునే వేతనం అందించాలని డిమాండ్ చేశారు

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# చలో కొత్తగూడెం మహాధర్నాను జయప్రదం చేయండి

**- ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్**



విజేత తల్లాడ : తల్లాడ మండలం, మల్సూర్ తండా గ్రామంలో తల్లాడ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం అధ్యక్షులు&గోర్ బంజారా జాతీయ రత్న అవార్డు గ్రహీత నాయక్ ధర్మసోత్ దశరధ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.దశరథ నాయక్ మాట్లాడుతూ ఛలో కొత్తగూడెంసింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట – మహా ధర్నాతేది 02 జూన్ 2026న జరిగే ఈ ధర్నాను మన జిల్లాలో వున్న ప్రజలందరూ హాజరై, జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. సింగరేణిలో జరుగుతున్న ఆదివాసీల బంజారా జాతి ప్రజలకు కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి పలు సమస్యలపై పోరాటానికి అందరూ తదితరులు రావాలని పిలుపునిచ్చారు

# జీతాలు అడిగితే బెదిరింపులు..




మణుగూరు మే 29 అక్షర విజేత : సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా ఓసి ఫోర్ దుర్గ( డి ఐ ఎం పి ఎల్) ఓబి కంపెనీ అనుబంధ కాంట్రాక్ట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులపై యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తోందని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీతాల ఆలస్యం, బోనస్ ఎగవేత, ప్రశ్నించిన వారిని విధుల నుంచి తొలగించడం వంటి ఘటనలతో కార్మికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

**జీతాలకు నెలల తరబడి నిరీక్షణ**

ప్రభుత్వ జి ఓ ప్రకారం ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాల్సి ఉండగా, 12 నుంచి 20వ తేదీ వరకు జాప్యం చేస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. మార్చి నెలలో పెరగాల్సిన జీతాలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. జీతం ఎప్పుడు అని అడిగితే నన్నే ప్రశ్నిస్తావా అంటూ బెదిరించి పలువురిని విధుల నుంచి తొలగించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

**బోనస్‌కు ఎగనామం**

కొత్త టెండర్ వచ్చినప్పటికీ పాత కార్మికులకు రావాల్సిన బోనస్‌లపై యాజమాన్యం మౌనం వహిస్తోంది. టెండర్ కోడ్ మారింది అనే సాకుతో బోనస్ చెల్లించకుండా తప్పించుకుంటున్నారని కార్మిక సంఘాల నేతలు మండిపడ్డారు

**కార్మికుల ఐక్యతకు గండి**

మస్టర్ల ఆశ చూపి కొందరు కార్మికులతో ఇతరులపై చాడీలు చెప్పిస్తూ ఐక్యతను దెబ్బ తీస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరికొందరిని బాడీగార్డులుగా మార్చుకుని వ్యక్తిగత పనులు చేయించుకోవడం, కంపెనీ విషయాలను చేరవేసే ఇన్‌ఫార్మర్లుగా వాడుకోవడం పరిపాటిగా మారిందని కార్మికులు వాపోతున్నారు

**స్థానికులకు తీరని అన్యాయం**

సింగరేణి కోసం ఇళ్లు, వ్యవసాయ భూములు కోల్పోయిన స్థానికులకు, మాజీ సింగరేణి కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, పొరుగు రాష్ట్రాల నుంచి తక్కువ వేతనాలకు కార్మికులను తీసుకొస్తున్నారని ఆరోపిస్తున్నారు. హాఫ్ లోడింగ్ పనుల్లో అనుభవం ఉన్న స్థానిక డ్రైవర్లు, ఆపరేటర్లను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు.

**విచారణ లేకుండానే తొలగింపు**

వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకున్నాడంటూ ఒక కార్మికుడిపై తప్పుడు నిందలు మోపి, ఎలాంటి విచారణ లేకుండా ఉద్యోగం నుంచి తొలగించి రోడ్డుపాలు చేశారని తోటి కార్మికులు తెలిపారు. రీ-జాయినింగ్ పేరుతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

**కార్మిక సంఘాల హెచ్చరిక**

ఈ నేపథ్యంలో కార్మిక సంఘాలు యాజమాన్యాన్ని తీవ్రంగా హెచ్చరించాయి. కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశాయి. పెండింగ్ జీతాలు, బోనస్‌లు వెంటనే చెల్లించాలని, అక్రమ తొలగింపులు నిలిపివేయాలని డిమాండ్ చేశాయి. ఈ వ్యవహారంపై సింగరేణి యాజమాన్యం, లేబర్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని స్థానికులు, కార్మికులు కోరుతున్నారు.

# విజనరీ కోచింగ్ సెంటర్ విద్యార్థి అర్ఫాజ్ అలీకి ఘన సన్మానం

**- తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**





విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలోని విజనరీ కోచింగ్ సెంటర్లో చదివి తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన మహమ్మద్ అర్ఫాజ్ అలీకి సత్తుపల్లి మున్సిపాలిటీలో ఘన సన్మానం నిర్వహించారు. "ప్రజా పాలన – ఇందిరా మహిళా శక్తి" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందించారు.రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి సత్తుపల్లి నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకురావడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అర్ఫాజ్ అలీ పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడే స్వభావంతో ఈ ఘనత సాధించాడని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, కృషి ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అర్ఫాజ్ అలీ నిరూపించాడని అన్నారు.

**తండ్రి కృషికి ప్రత్యేక గుర్తింపు :**

అర్ఫాజ్ అలీ విజయం వెనుక అతని కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా కుమారుడి విద్య కోసం నిరంతరం శ్రమించి ప్రోత్సహించిన తండ్రి మహమ్మద్ అఫ్జల్‌ను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, అర్ఫాజ్ అలీ విజయం ఇతర తల్లిదండ్రులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**విజనరీ కోచింగ్ సెంటర్‌పై ప్రశంసలు :**

సత్తుపల్లి పట్టణంలోని విజనరీ కోచింగ్ సెంటర్ విద్యార్థులను ఉత్తమ ఫలితాల దిశగా తీర్చిదిద్దుతూ మంచి గుర్తింపు తెచ్చుకుంటోందని ఎమ్మెల్యే కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఈ సంస్థ నుంచి మరిన్ని రాష్ట్ర స్థాయి ర్యాంకులు రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ గ్రామీణ ప్రాంత యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం అభినందనీయమని అన్నారు.

**ఎమ్మెల్యే సందేశం :**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, "సత్తుపల్లి మట్టిలో ఎంతో ప్రతిభ దాగి ఉంది. అర్ఫాజ్ అలీ సాధించిన విజయం దానికి నిదర్శనం. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత. ప్రభుత్వం తరపున ప్రతిభ గల విద్యార్థులకు ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తాం. అర్ఫాజ్ అలీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి సమాజానికి సేవ చేయాలి," అని ఆకాంక్షించారు.

**భారీగా హాజరైన ప్రజాప్రతినిధులు :**

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెహానా కమలపాషా, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత వేణు, మున్సిపల్ కమిషనర్ నరసింహన్, చల్లగుల్ల నరసింహారావు, విజనరీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు జొన్నలగడ్డ రాజు, కంచపోగు గోపాలరావు, ఖమ్మంపాటి రామకృష్ణ, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అర్ఫాజ్ అలీకి అభినందనలు తెలిపారు.

# నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే కనకయ్య



విజేత తల్లాడ : కామేపల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు నియామకం తర్వాత మొదటిసారిగా మండలంలో ఏర్పాటైన జోగుగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీని శుక్రవారం నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి, ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ , సరిరాం నాయక్ ల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న గ్రామ సంఘ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఇస్లావత్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర భీముడు జరపల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ధరావత్ సుక్య, జనరల్ సెక్రెటరీ జరపల బన్సీలాల్, కార్యదర్శిగా దారావత్ బద్య మరియు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వర్గాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందేటట్లుగా కృషి చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని పటిష్ట స్థితికి తీసుకురావాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యవర్గ సభ్యులు జరపల కుమార్ బానోత్ రాజకుమార్, జరపల నెహ్రూ మాళోత్ కుమార్, జరపల వినాయకుడు భూక్య విజయ్, అజ్మీర సురేష్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ, సింగం వెంకన్న, సిరిపురపు కోటయ్య పుచ్చకాయల అప్పారావు, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, జరపల లక్ష్మణ్ నాయక్, హట్కర్ శంకర్, జరపల ఫుల్ సింగ్ భూక్య లక్ష్మణ్ మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్



విజేత, ములకలపల్లి కేంద్ర లో బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు,డీజిల్,నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మే 29 న శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో ములకలపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అధికారులకు మెమోరాణం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్య తరగతి ప్రజల మీద పెట్రోలు,డీజీలు,గ్యాస్ నిత్యవసర సరుకులు బస్ ఛార్జీలు,రైల్వే చార్జీలు,విమానా చార్జీలు,ఆరోగ్యానికి సంబంధించిన మందులు,కిరాణా,వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచి పేద,మధ్యతరగతి వర్గాల ప్రజల మీద భారాలు మోపటం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పరిపాలనకు నిదర్శనమని విమర్శించారు.విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను హింసించడం,మానసికంగా వేధించటం ప్రజల జీవితాలను నరకయాతనగా మార్చటం ఏ మేరకు సమంజసమైనదని ఆయన ప్రశ్నించారు.నరేంద్ర మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కి వచ్చిన తర్వాత స్వదేశీ విదేశీ బడా పెట్టుబడి వర్గాల ప్రయోజనాలకు వారి లాభాల కోసం పాటుపడుతున్నారని,ప్రజలను గాలికి వదిలేసినారని విమర్శించారు.ప్రజలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే,మతోన్మాదాన్ని,అల్లర్లను రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ప్రజల చేత తిరస్కరించబడతారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకలు బండారు నాగేంద్రబాబు,ఎర్రగొర్ల రామారావు, ఓరుగంటి శ్రీను ఊకే వెంకటేష్, సవల్ల శివ బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

విజేత మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# నూతన బోర్ మోటార్ ప్రారంభం

- గ్రామంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తాం
- మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్



విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో 1వ వార్డు లో మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ పాలక వర్గ సభ్యులతో కలిసి నూతన బోరుమోటార్ ను ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేస్తామని గ్రామంలో నీటి ఎందడి లేకుండా చూస్తామని అన్నారు.గ్రామంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తాం గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్నటువంటి తదితర ఏ సమస్యలైన తమ దృష్టికి తీసుకు రావాలంటూ గ్రామ ప్రజలకు తెలిపారు.గ్రామ అభివృధియే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మానస ప్రకాష్,పుట్ట కిష్టయ్య,గుర్రాల రాజు, గుర్రాల నరేష్,సంపత్, సత్తయ్య ఇంద్రమ్మ,లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న అందరికి ముత్యాల తలంబ్రాలు

- భద్రాచలం అందించిన 100కిలోల తలంబ్రాలు భక్తులందరికి
- మహిమాన్వితమైనవి భద్రాచల ముత్యాల
- తలంబ్రాలు రామకోటి రామరాజు



విజేత గజ్వేల్ : రామకోటి రామరాజు గత 30 సంవత్సరాల నుండి చేస్తున్న నిర్విరామ రామభక్తికి మెచ్చి భద్రాచల దేవస్థానం 100కిలోల ముత్యాల తలంబ్రాలు అందజేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భక్తులు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భక్తితో గోటి తలంబ్రాలు అందించారని వారందరికీ తిరికి ముత్యాల తలంబ్రాలు అందిస్తున్నామన్నారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యాన తలంబ్రాలు మహిమాన్వితమైనవని అన్నారు. తలంబ్రాలు అందని వారు ఎవరైన ఉంటే రామకోటి కార్యాలయంలో తీసుకోవాలన్నారు. సంవత్సరాల పాటు సుగంధ పరిమళాలు వెదజల్లేవే భద్రాచల ముత్యాల తలంబ్రాలు అన్నారు.ఆ తలంబ్రాలు పొందడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా రామ నామాన్ని లిఖించి తరించాలన్నారు.

## కళ్యాణ లక్ష్మి - షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

- 104 మంది లబ్ధిదారులకు రూ. 1.04 కోట్లు అందజేత





విజేత, పాపన్నపేట : పాపన్నపేట మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి – షాది ముబారక్ పథకాల కింద 104 చెక్కులను మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పంపిణీ చేశారు. పాపన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం లబ్ధిదారులకు 104 మందికి రూ. ఒక కోటి నాలుగు లక్షల పన్నెండు వేల అరవైనాలుగు రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించి, వారి జీవితాల్లో కొత్త వెలుగు నింపే లక్ష్యంతో ఈ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధి చేకూరేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపేట నరేందర్ గౌడ్, పాపన్నపేట సర్పంచ్ పావణి నరేందర్ గౌడ్, తహశీల్దార్ సతీష్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సంచలన పీఎంజే రాబరీ కేసు సూత్రధారి సుభోధ్ సింగ్ అరెస్ట్.. - పోలీసు కస్టడీకి పిటిషన్

- బీహార్ లోని ఆరు కోర్టుల పీటీ వారెంట్లతో బీహార్ జైలు నుంచి కరీంనగర్‌కు తరలింపు - సీపీ గౌష్ ఆలం





విజేత కరీంనగర్ : ఈ నెల 3వ తేదీన కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీలో పనిచేసే ఉద్యోగులపై కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడిన సంచలన రాబరీ కేసులో ప్రధాన నిందితుడు, సూత్రధారి అయిన సుభోధ్ సింగ్‌ను కరీంనగర్ పోలీసులు బీహార్ రాష్ట్రంలోని పూర్ణియా జైలు నుంచి పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.ఈ కేసుతో పాటు ఇతర కేసుల్లోనూ నిందితుడిగా ఉన్న సుభోధ్ సింగ్‌పై వివిధ కోర్టుల్లో నమోదైన కేసుల నేపథ్యంలో, మొత్తం ఆరు కోర్టుల పరిధిలో పీటీ వారెంట్లకు అనుమతులు పొందిన అనంతరం అతడిని కస్టడీలోకి తీసుకుని కరీంనగర్‌కు తరలించినట్లు సీపీ పేర్కొన్నారు.సుభోధ్ సింగ్‌తో పాటు ప్రత్యేక పోలీసు బృందం గురువారం రాత్రి కరీంనగర్‌కు చేరుకోగా, అర్ధరాత్రి నిందితుడిని గౌరవ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. అనంతరం కోర్టు రిమాండ్ విధించడంతో అతడిని జైలుకు తరలించినట్లు వెల్లడించారు.కేసుకు సంబంధించిన అంశాలపై మరింత లోతుగా విచారణ జరిపేందుకు, నిందితుడిని వారం రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగించాలని కోరుతూ కరీంనగర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలో మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

## మన సమాజం - మన రక్తం



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పట్టణంలోని శ్రీ ఆధ్య హాస్పిటల్లో ఒక పేషెంట్ కు అత్యవసరంగా రక్తం అవసరం ఉన్నది అని మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ స్వామికి తెలియజేయగానే వెంటనే పేషెంట్ కు సంబంధించినటువంటి పూర్తి వివరాలు గ్రూపులో వెల్లడించడం మరియు తెలిసిన వారికి పంపడం ద్వారా కోడూరు శరత్ చంద్ర వెంటనే స్పందించి వారు ఆసుపత్రికి చేరుకొని రక్తం ఇవ్వడం జరిగింది. వారు కూడా ఇప్పటి వరకు 42వ సారి రక్తదానం చేయడం జరిగింది. వెంటనే స్పందించి రక్తం అందించినందుకు ఫౌండేషన్ తరపున కోడూరు శర చంద్ర గారికి ఫౌండేషన్ సభ్యులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్న దని సమాచారం రాగానే అనేక మార్లు ఫౌండేషన్ సభ్యుల ద్వారా మరియు ఇతర సభ్యుల ద్వారా రక్తం అందజేసినట్లు మహేష్ స్వామి అన్నారు అదేవిధంగా. పేషెంట్ కు సంబంధించినటువంటి కుటుంబ సభ్యులు మన సమాజం ఫౌండేషన్ నిర్వాహకులకు మరియు రక్తదానం అందించినటువంటి రక్త దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్సై వెంకట రమణ రెడ్డికీ శుభాకాంక్షలు తెలిపిన మహేందర్ రెడ్డి



విజేత గజ్వేల్ : జగదేవపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్సే వెంకట రమణ రెడ్డి కీ ఎస్సైగా పదోన్నతి పొందిన సందర్భంగా శుక్రవారం జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భూతుకురి మహేందర్ రెడ్డి గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సే వెంకట రమణ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూతుకురి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఆయన చేసిన సేవ తన ఉద్యోగ జీవితంలో ఎంతో ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఏ ఎస్సె వెంకట రమణ రెడ్డి సేవలు అభినందనీయమన్నారు. వారి సేవ 22 ఏళ్ల కానిస్టేబుల్ సేవ 6 ఆరు సంవత్సరాలు హెడ్ కానిస్టేబుల్ బాధ్యత 7 ఏడు సంవత్సరాలు ఏ ఎస్సే గా ప్రజాసేవలో విశిష్ట ప్రస్థానం చేసి నేడు ఎస్సైగా పదోన్నతి పొంది గజ్వేల్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్సై వెంకట రమణ రెడ్డికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ఎస్సే వెంకట రమణ రెడ్డి మరింత ఉన్నంత పదవులు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



విజేత ఇల్లంతకుంట: మండలంలోని పత్తికుంటపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ జుట్టు శేఖర్ శుక్రవారం ప్రారంభించారు.120 మీటర్ల పొడవుతో సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో ఈ సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగానే ఈ పనులు చేపడుతున్నామని సర్పంచ్ జుట్టు శేఖర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్, ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి, ఏఈ రాజేష్, గ్రామ కార్యదర్శి సాయి సుధ, వార్డు సభ్యులు,భారతి,పూజ,రాజమణి, రవి. భాస్కర్,చింతాలపల్లి చిన్న శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ ,రమణ రెడ్డిలు, తదితరులు పాల్గొన్నారు.

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించండి

- రైతుల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- మండలంలోని డీలర్లకు వ్యవసాయ అధికారి వైష్ణవ్ సూచన



విజేత, ఏర్గట్ల : ఖరీఫ్ సాగు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండలంలోని రైతువేదిక లో విత్తన, పురుగుమందు డీలర్లతో మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లకు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా రైతులకి నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం సూచిస్తున్న వరి రకాలను రైతులకి అందు బాటులో ఉంచాలని, ప్రతి రైతుకి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించడం జరిగింది. ఏ విషయంలోఅయినా రైతుల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ కలిగిన విత్తన వ్యాపారులవద్దనే విత్తనాలు తీసుకోవాలని వేరే ఎవరైనా విత్తనాలు అమ్మితే వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ,మండల డీలర్లు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..**




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని బోర్గాం లో కొనసాగుతున్న బీజేపీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ఎన్నికలు లేనప్పుడు కూడా సమాజంలో పార్టీ పని నిరంతరం జరిగే విధంగా చూడాలన్నారు. అన్ని అనుబంధ సంస్థలతో సమన్వయం ఏర్పరుచుకోవాల న్నారు. సంస్థలు వేర్వేరు రంగాల్లో పని చేసిన లక్ష్యం మాత్రం ఒకటేనని చెప్పారు. ప్రపంచంలో భారత్ స్థానం గౌరవం పెరిగిందని, మోడీ నేతృత్వంలో అనేక పథకాలు గ్రామస్థాయి వరకు కూడా చేరుతున్నాయ న్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి, కర్ణాటకలోని బెల్గావి ఎమ్మెల్యే అభయ్ పాటిల్ జిల్లా ప్రశిక్షణా తరగతుల ముగింపు సమావేశానికి హాజర య్యారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,జాతీయ పసుపు చైర్మన్ పల్లె గంగా రెడ్డి పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరుకున్న వివోఏ ల సమ్మె "హామీలు నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్*



విజేత,ఏర్గట్ల, మే 29 : తెలంగాణ ఐకెపి వివోఏ ఎంప్లాయిస్ అసో సియేషన్ (స్వతంత్ర యూనియన్) ఆధ్వర్యంలో ఏర్గట్ల మండల సమాఖ్య కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె 5వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం ఎన్నికల ముందు వివోఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వివోఏలు ఆందోళన కొనసాగించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, అధికారంలోకి వస్తే వివోఏలకు కనీస వేతనంగా రూ.26 వేలును అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ విషయమై పలుమార్లు ప్రభుత్వాన్ని కలిసి వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ (సీతక్క) ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలోనే వివోఏలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించి, వారికి గౌరవ ప్రదమైన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారని తెలిపారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వివోఏల సమస్యలపై ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.గ్రా మీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నప్పటికీ, గ్రామస్థాయిలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్న వివోఏలను మాత్రం పట్టించుకో వడం లేదన్నారు. పనిభారం రోజురోజుకు పెరుగుతోందని, కానీ వేతనాల విషయంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు.ఇటీవల సెర్ప్ సీఈఓ గ్రామ సంఘాల లాభాల నుంచి రూ.25 వేల వరకు వేతనం తీసుకోవచ్చని జీవో జారీ చేయడం ద్వారా సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. అయితే తమకు గ్రామ సంఘాల నుంచి కాకుండా నేరుగా సెర్ప్ ద్వారా వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు:వివో ఏలకు కనీస వేతనంగా రూ.26 వేలును అమలు చేయాలి.సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింప చేయాలి.అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలి.సాధారణ, ప్రమాద మరియు ఆరోగ్య భీమా కింద రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి.ట్యాబ్‌లు మరియు ఇంటర్నెట్ సౌకర్యం అందించా లి.58 జీవోను సవరించి జాబ్ చార్ట్ ఇవ్వాలి.ఈ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 18 వేల మంది వివోఏలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యా ప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండలానికి చెందిన వివోఏలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**- నిజామాబాద్ తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో డా.పిడమర్తి రవి పిలుపు**



విజేత నిజామాబాద్ ప్రతినిధి : జూన్ 21న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వ్యవస్థాపక అధ్యక్షులు డా.పిడమర్తి రవి పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో శుక్రవారం నిజామాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకాల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీని స్వాగతిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాల్లో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ కాస్త లేట్ అయినప్పటికీ ఉద్యమ కారుల ఆకాంక్షను నెరవేర్చ దిశగా అడుగులు వేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల కేకే కమిటీ క్షేత్ర స్థాయిలో జిల్లాల్లో పర్యటించి ఉద్యమకారుల అభిప్రాయాలను సూచనలను తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం కొంతమంది కుటుంబా లకు సహకారం అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా ఉద్యమ కారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమకారునికి ఆదుకో వాలని పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఉద్యమకారులందరినీ ఏకతాటిపై తీసుకువటానికి జూన్ 21 హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ఉద్య మకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నామని దానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఉద్యమకారులు హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావే శంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండల ప్రదీప్, నిజామాబాద్ జిల్లా చైర్మన్ పుప్పాల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లాప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి రాజు గౌడ్, కో కన్వీనర్ బరికుంట శ్రీనివాస్, అబ్బి ప్రగతి కుమార్, ఉపాధ్యక్షులు నవతే ప్రతాప్, కార్య దర్శులు మేత్రి రాజశేఖర్, జ్వాల రాణి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరకు అక్రమ ఇసుక విక్రయాలపై ఆగ్రహం



విజేత, ఏర్గట్ల, మే 29 : మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఇసుకను కొందరు వ్యక్తులు అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తూ పేదలపై భారం మోపుతున్నారని ఆరోపిస్తూ తాళ్లరాం పూర్ సర్పంచ్ బెజ్జారపు పావని భాను ప్రకాష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ మొత్తాన్ని లబ్ధిదారుల నుంచి వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో బాధితుల తరపున బెజ్జరపు పావని భాను ప్రకాష్ మండల తహ సీల్దార్ మల్లయ్య ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు ఇసుక మాఫియాగా మారి అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారని ఆరోపిం చారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఇసుక సరఫరా జరగాలని, అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన మైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇం దిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడటమే తమ లక్ష్యమని తెలిపారు. పేద ప్రజల కష్టార్జిత డబ్బును దోచుకునే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించవద్దని గ్రామ ప్రజలకు వారు సూచించారు. ఎవరైనా అధిక ధరలు డిమాండ్ చేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అక్రమ ఇసుక విక్రయా లపై నిరంతరం పోరాటం కొనసాగిస్తూ లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు.

# దేశానికి సేవ చేసే వారిని గౌరవించుకోవడం మన బాధ్యత

**- మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా**



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సైనికులు మన గురించి వారి కుటుంబాలను వదిలి దేశ సరిహద్దులు కాపలా కాస్తుంటే, రైతులు మానవాళి ఆకలిని తీర్చి ఆరుగాలం కష్టం చేసి శ్రమించి మనకు ఆహారాన్ని అందిస్తున్నారని, దేశానికి సేవ చేసే వీరిని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని ముక్క దేవేందర్ గుప్తా అన్నారు. మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ప్రత్యేక పాఠశాలలో టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జై జవాన్ జై కిసాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ సైన్యంలో పని చేసిన మాజీ సైనికులు గూడా శ్రీనివాసరెడ్డి, షేక్ మహమ్మద్, అదే విధంగా రైతులు ఎం.వెంకట్ రెడ్డి, మద్దిపూడి చక్రవర్తి లను ఘనంగా సన్మానిం చారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య అధ్యక్షతన నిర్వ హించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, మాయావర్ రాజేశ్వర్, డాక్టర్ ముక్క వినోద్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా టిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం మాట్లాడుతూ ఇంత వరకు 85 మంది సైనికులను, రైతులను సన్మానించామని, అతి త్వరలోనే 100 మందిని సన్మానించి ఒక మహా సభ ఏర్పాటు చేయటానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటి సుధాకర్ గుప్తా, కే.నరసింహారావు, టి.జితేందర్ రెడ్డి, చల్ల గంగాధర్, స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు రాజేశ్వరి, స్నేహ సొసైటీ రాజశేఖర్, తదితరులు హాజర య్యారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,
కొమురంభీం ఆసిఫాబాద్

# కొల్హారి బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా మారిన రహదారి వెంటనే మరమ్మతులు చేపట్టాలని వాహనదారుల డిమాండ్



విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని ఇచ్చోడా–సోనాల ప్రధాన రహదారిలో కొల్హరి గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద రహదారి ప్రమాదకర పరిస్థితికి చేరుకుంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా బ్రిడ్జి పక్క భాగంలో భారీగా మట్టి కొట్టుకుపోయి ఒక పీట్ ఎత్తు వరకు నేల కిందికి జారిపోయింది.దీంతో రహదారి అంచు బలహీనంగా మారి ఎప్పుడు కూలిపోతుందోనన్న భయాందోళన వాహనదారుల్లో నెలకొంది. ఈ రహదారిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, ముఖ్యంగా రాత్రి సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు తెలిపారు.బ్రిడ్జి వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, రైతులు ఈ మార్గంలో ప్రయాణించేందుకు భయపడుతున్న పరిస్థితి ఏర్పడింది. ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతు పనులు ప్రారంభించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మరింత వర్షాలు కురిస్తే రహదారి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు.ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి బ్రిడ్జి పక్కన రక్షణ గోడ నిర్మించడం, మట్టి నింపడం, రహదారిని బలోపేతం చేయడం వంటి పనులు వెంటనే చేపట్టాలని వాహనదారులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్యోగాల మోసం, ప్రైవేటీకరణతో యువతను కేంద్రం మోసం చేసింది, ఏఐవైఎఫ్



విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏఐవైఎఫ్ జిల్లా కార్యాలయంలో పట్టణ నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం పదేళ్లు గడిచినా నిరుద్యోగ యువతకు నిరాశ మాత్రమే మిగిల్చిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఉద్యోగ అవకాశాలను తగ్గిస్తున్నారని విమర్శించారు. నీట్, రైల్వే, బ్యాంకింగ్ వంటి పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకులు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని తెలిపారు.కొత్త విద్యా విధానం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్స ోర్సింగ్ విధానాలు పెంచుతున్నారని ఆరోపించారు.అగ్నిపథ్ వంటి పథకాలతో యువత భవిష్యత్తును నాలుగేళ్ల ఒప్పందాలకు పరిమితం చేస్తున్నారని అన్నారు.ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రశ్నపత్రాల లీకులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని, జాతీయ విద్యా విధానం–2020ను రద్దు చేయాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు హరీష్, రాజు, రిషి, రంజిత్ పాల్గొన్నారు.

# పిప్పిరి మార్కెట్ సబ్‌యార్డ్ మంజూరుపై మండల ప్రజల హర్షం



విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామంలో మార్కెట్ సబ్‌యార్డ్ మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 33 తేదీ 27.05.2026ను జారీ చేసి గెజిట్ విడుదల చేయడంపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ, గతంలో పిప్పిరి గ్రామం నుంచి అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర సమయంలో రైతులు మార్కెట్ సబ్‌యార్డ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మార్కెట్ సబ్‌యార్డ్‌కు ఆమోదం తెలుపుతూ జీఓ విడుదల చేయడం ఆనందదాయకమన్నారు. పిప్పిరి మార్కెట్ సబ్‌యార్డ్ ఏర్పాటుతో బజార్ హత్నూర్ మండలంలోని రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ దిగుబడులను సమీపంలోనే విక్రయించుకునే అవకాశం కలుగుతుందని, రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు పంటలకు సరైన ధర లభించే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ మార్కెట్ సబ్‌యార్డ్ మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పెద్దపల్లి ఎమ్మెల్యే రమణారావు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లకు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే సబ్‌యార్డ్ నిర్మాణ పనులు ప్రారంభం కానుండటంతో రైతుల్లో ఆనంద వాతావరణం నెలకొన్నదన్నారు. ఈ కార్యక్రమంలో పిప్పిరి సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జల్కె పాండురంగ్, చిలుకూరి భూమన్న, గవ్వల దేవేందర్, కళ్లెం విట్టల్, విజేందర్, విలాస్, శ్రీనివాస్, గాండ్ల రమేష్, చట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నిర్వహణలో బదిలీలు సర్వ సాధారణం

- **మక్తల్ సీఐ రామ్ లాల్**





విజేత కృష్ణ : మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన భాగ్యలక్ష్మి రెడ్డి సుమారు రెండు సంవత్సరాల పాటు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. బదిలీపై జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళుతున్న సందర్భంగా మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా నూతనంగా మక్తల్ పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పి. రాజుకు మక్తల్ పోలీసులు స్వాగతం పలుకుతూ సన్మానించారు.ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వ సాధారణమని, ప్రజలకు సేవ చేయడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తన విధుల్లో క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదపూర్వక వైఖరి, కేసుల విచారణలో చురుకుదనం ప్రదర్శించి మంచి గుర్తింపు పొందారని కొనియాడారు.నూతన ఎస్సై పి. రాజు కూడా ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 రేవతి, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి రాజు





విజేత కృష్ణ : మక్తల్ పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్)గా ఎస్ఐ పి రాజు బాధ్యతలు స్వీకరించారు. ఇతను ఇంతకుముందు దామరగిద్ద ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి మక్తల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఇంతకు ముందు మక్తల్ ఎస్సైగా విధులు నిర్వహించిన భాగ్యలక్ష్మి రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి (వి ఆర్ ) బదిలీ అయ్యారు ఈ సందర్భంగా నూతన ఎస్సై పి రాజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ గారు నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేసి, మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్



విజేత తాండూరు : బషీరాబాద్ మండల కేంద్రంలో 12వ వార్డులో నర్సోజి భార్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న వార్డు సభ్యులు జైహీర్, సీనియర్ నాయకుడు అంజి గౌడ్, స్థానిక సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ అంత్యక్రియలకు ఆర్థికసాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ ,స్థానిక యువ నాయకులుపాల్గొన్నారు.

# సేవ భావాన్ని చాటుకున్న డాక్టర్ సంపత్ కుమార్



విజేత తాండూరు : వికారాబాద్ జిల్లా తాండూరు కు చెందిన ప్రముఖ డాక్టర్ సంపత్ కుమార్ మరో సరి సేవ భావాన్ని చాటుకున్నారు తాండూరు మండలం అంతారం రాజీవ్ కాలనీకి కి చెందిన "రస్నాం ప్రశాంత్ కుమార్" గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడతూ మృతి చెందడంతో అంత్యక్రియలనిమిత్తమ్ శుక్రవారం నాడు 4000/– రూపాయలు అందజేశారు.ఎక్కడ ఎవరూ ఆపదలో ఉన్న సేవ భావాన్ని పంచడం లో ముందుంటున్న డాక్టర్ సంపత్ కుమార్ఈ కార్యక్రమం లో అంతారం గ్రామానికి చెందిన వార్డు మెంబర్స్, తదితరులైన సేరి విలాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ వడ్డే.విశ్వనాథ్.శ్రీను ,తదితరులు ఉన్నారు

# విధులను బహిష్కరించిన న్యాయవాదులు




విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఏలూరు జిల్లా ఏలూరు కు చెందిన న్యాయవాదులు పి రమేష్, పీ పుల్లయ్య పై జరిగిన దాడిని ఖండిస్తూ తాడేపల్లి గూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కొవ్వూరు అప్పిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి మద్ద శ్రీ ను బాబు, కార్యవర్గ సభ్యులు శనివారపు వెంకట రామకృష్ణ, టీ లోకేష్ న్యాయవాదులు అరిటాకుల దశరథ రామ్, పుప్పాల శ్రీహరి సుబ్బారావు, దూలం రత్నశేఖర్, మల్లవరపు శివరాం, మామిడి ప్రసాద్ పాల్గొన్నారు.

# శ్రీమద్ది ఆలయానికి ధర్మకర్తల మండలి నియామకం..

## చైర్మన్ గా నేడు ప్రమాణ స్వీకారం చేయను రాజాన..



విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానానికి ప్రభుత్వం నూతనంగా ధర్మకర్తల మండలిని నియమించింది. 11 మందితో కూడిన ధర్మకర్తల మండలి సబ్యులుగా రాజాన సత్యనారాయణ, శ్రీమతి ఓబిళ్ళనేని సూర్యభవానీ,చింతపల్లి రత్నసురేష్, ధూళిపాళ్ల సూర్యచంద్ర వెంకట ప్రభాకరరావు, శ్రీమతి వల్లూరి సునీత, శ్రీమతి జగన్నాధం వెంకటమ్మ, శ్రీమతి తిరుమలశెట్టి నాగ వరలక్ష్మి అనీల,దూనబోయిన నారాయణ మూర్తి, గెడా దుర్గా హరిసాగర్ చందు,నడిపల్లి విధ్యాధర్, శ్రీమతి ఆరుగొల్లు సావిత్రి లను ప్రభుత్వం నియమించింది. చైర్మన్ గా జంగారెడ్డిగూడెం కు చెందిన రాజాన సత్యనారాయణ (పండు), కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. కాగా వీరితో పాటు శ్రీ స్వామి వారి దేవస్థానం సీనియర్ అర్చకులు వేదాంతం వెంకటాచార్యులు ఎక్స్ అఫిషియో మెంబరుగా నియమింపబడ్డారు. ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శనివారం ఉదయం 11.02 నిమిషాలకు స్వామి వారి దేవస్థానం వద్ద నిర్వహించనున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనరు మరియు కార్య నిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

# నిరుపేదలకు భోజనం పొట్లాలు అందజేత





విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : పట్టణంలోని నిరుపేద వృద్ధులకు, బిక్షాటన చేసేవారికి వివేకానంద సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం భోజనం పొట్లాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి ఏలేశ్వరం ఇంచార్జ్ పెండ్యాల రాజు మాట్లాడుతూ రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన తీపర్తి సుబ్బారావు,ప్రభావతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి అర్థిక సాయంతో సుమారు 50మంది వృద్ధులకు,బిక్షాటన చేసుకునే వారికి భోజనం పొట్లాలను,బిస్కెట్ ప్యాకెట్లు,కేకు ప్యాకెట్లు అందజేయడం జరిగిందని అన్నారు.అలాగే పుట్టినరోజు పెళ్లిరోజు తదితర కార్యక్రమాలకు ఇలా ఆహార పొట్లాలను పంపిణీ చేయాలంటే వివేకానంద సేవా సమితి సభ్యులను సంప్రదించగలనన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ భోజనం హోటల్ శ్రీనుబాబు,మెడికల్ షాప్ లక్ష్మణ్, డోర్ షాప్ రమేష్, సునీల్, మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ లా లో డాక్టరేట్ సాధించిన రవీంద్ర



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రముఖ న్యాయవాది హరిదాసుల రవీంద్ర కుమార్ క్రిమినల్ లా లో డాక్టరేట్ సాధించారు. రవీంద్ర కుమార్ 1992లో ప్రముఖ న్యాయవాదులు చామర్తి సుందరకామేశ్వరరావు, కే సి రెడ్డి భాస్కర్ రావు వద్ద జూనియర్ న్యాయవాదిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. న్యాయవాదిగా అంచెలంచెలు గా ఎదుగుతూ 2006లో తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా, స్పోర్ట్స్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. 2007 నుంచి 2012 వరకు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సేవలందించారు.2008లో పబ్లిక్ నోటరీగా నియమితుల య్యారు. ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, డిసిసిబి బ్యాంకు లకు న్యాయ సలహా దారుగా వ్యవహరిస్తున్నారు. క్రిమినల్ లా లో డాక్టరేట్ సాధించిన రవీంద్ర కుమార్ ను స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించా రు. రవీంద్రను అభినందించిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొవ్వూరి అప్పిరెడ్డి, ఉపాధ్యక్షులు గొల్ల శేఖర్, కార్యదర్శి కంకట శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బండారు మనోహర్, ముప్పిడి సురేష్ రెడ్డి, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుసులూరి శివరామకృష్ణ, మాజీ ఏజీపీ మాకా శ్రీనివాస్, కొండపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులుశిరిగినీడి విజయ కృష్ణ, దూలం విజయ కుమార్, తోట రాంబాబు, కొత్తపల్లి సత్యనారాయణ, నయనాల నారాయణ స్వామి ఉన్నారు.

# విద్యుత్తు సమస్యలనువెంటనే పరిష్కరించాలి - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : వేసవి వడగాల్పుల నేపథ్యంలో ప్రజలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యుత్తు సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించా రు.స్థానిక విడిది కార్యాలయం లో శుక్రవారం విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం కలిగే విధంగా విద్యుత్ అధికారుల పనితీరు ఉండాలన్నారు.ఏ ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని చెప్పారు. వృద్ధులు, పిల్లలు, వివిధ రకాల వ్యాధులతో బాధపడేవారు విద్యుత్ అంతరాయం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. మరోవైపు ఈదురు గాలుల కారణంగా విద్యుత్తు స్తంభాలు కూలటం, తీగలు తెగిపడటం వల్ల విద్యుత్తు సరఫరాలో ఏర్పడే సమస్యలను వీలయినంత వేగంగా పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. లో వోల్టేజీ సమస్యలను పరిష్కరించి ట్రాన్స్ఫార్మర్లు పూర్తి సామర్థ్యంతో పని చేసే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్తు సరఫరా అనేది అత్యవసర సేవల విభాగంలో ఉందని, పైనుంచి కింది స్థాయి వరకు విద్యుత్తు శాఖ సిబ్బంది ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, డి ఈ నరసింహమూర్తి, పట్టణ ఏడి రవిశంకర్, రూరల్ ఏడి రామకృష్ణ ఇంజనీర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి.. 8 మంది అరెస్ట్



విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : జంగారెడ్డిగూడెం పోలీసులు పేకాట శిబిరం పై దాడి చేసి 8 మందిని అరెస్టు చేశారు. జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు సాంకేతికతను వాడుకుంటూ సరికొత్త వ్యూహాలతో విరుచుకుపడుతున్నారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక శక్తుల ఆటకట్టించడానికి జంగారెడ్డిగూడెం పోలీసులు సరికొత్తగా డ్రోన్ కెమెరాల నిఘాను ఏర్పాటు చేశారు.ఈ నిఘాలో భాగంగా శుక్రవారం జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామ పంచాయతీ పరిధిలో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. వేగవరం గ్రామం లోని బీసీ కాలనీ శివారున గల నిర్మానుష్యమైన ఖాళీ ప్రదేశంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో జంగారెడ్డిగూడెం ఎస్ఐ వీర ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి నేరుగా వెళ్లకుండా, నిందితులు పారిపోకుండా ఉండేందుకు తొలుత డ్రోన్ కెమెరా సహాయంతో గగన తలం నుండి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.డ్రోన్ విజువల్స్ ఆధారంగా పేకాట స్థావరాన్ని ఖచ్చితంగా గుర్తించిన ఎస్ఐ మరియు సిబ్బంది ఆ ప్రాంతాన్ని చుట్టు ముట్టి, పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదుపులోకి తీసుకొన్న ఎనిమిది మంది నిందితుల వద్ద నుండి పోలీసులు 20,370 రూపాయల నగదు, ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొన్నారు.ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం ఎస్ఐ వీరప్రసాద్ మాట్లా డుతూ మండల పరిధిలో జూదం (పేకాట), గంజాయి రవాణా, నాటుసారా తయారీ వంటి ఎలాంటి అసాంఘిక, చట్ట విరుద్ధమైన కార్య కలాపాలు నిర్వహించినా సహించేది లేదని హెచ్చరించారు. లోతట్టు, మారు మూల ప్రాంతాలపై నిరంతరం డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంటుందని, నిబంధ నలు ఉల్లం ఘించే వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# గణపవరం మరియు చిలకలూరిపేట పట్టణంలో ఘనంగా ప్రతిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలు




విజేత గణపవరం చిలకలూరిపేట : నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరీష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపవరం గ్రామంలోని తులసి వృద్ధాశ్రమం మరియు చిలకలూరిపేట పట్టణంలోని ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నెల్లూరి సదాశివరావు మాట్లాడుతూ, ప్రత్తిపాటి పుల్లారావు నిరాడంబర జీవితం గడుపుతూ పేదల పక్షపాతిగా నిలిచారని తెలిపారు. నన్నపనేని టరీష్ మాట్లాడుతూ, పేదలకు కంటి వెలుగు ప్రసాదిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తూ, ప్రజల కష్టసుఖాలే తన ధ్యేయంగా భావించే నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు గారేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, చల్లగుండ్ల శివబాబు పెదవల్లి రామారావు అనుమంచి రమణ కుమీర్, ఆరేమల్లి, రియాజ్, పోపూరి అజయ్, అమరమణి, , శరత్ తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహిత హత్య కేసు మిస్టరీని ఛేదించిన పోలీసులు..

- వివాహేతరవాహేత సంబంధమే ప్రాణం తీసింది..
- అనుమానంతో మహిళ హత్య
- కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన పోలీసులు
- పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



విజేత, ఏలూరు ప్రతినిధి: ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ మిస్సింగ్ గా నమోదైన కేసు దర్యాప్తు లో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. అప్పుగా ఇచ్చిన డబ్బుల వివాదం మరియు వివాహేతర సంబంధంలో తలెత్తిన అనుమానాలతో ఒక మహిళను అత్యంత కిరాతకంగా చంపి, గుంత తవ్వి పూడ్చి పెట్టిన ఘోర ఉదంతాన్ని ఏలూరు పోలీసులు ఛేదించారు.ఈ హత్యకు సంబంధించిన వివరాలను ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని సౌరిపురం గ్రామానికి చెందిన మల్లవల్లి విశాలి గుడివాడలోని బంధువుల ఇంటికి వెళ్తు న్నానని చెప్పి ఇల్లు వదిలి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె మొబైల్ ఫోన్ కూడా స్విచ్చాఫ్ రావడంతో, భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు త్రీ టౌన్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.త్రీ టౌన్ సీఐ వి. కోటేశ్వరరావు, ఎస్సై పి. రాంబాబు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అదే గ్రామానికి చెందిన దర్శన్ ఫ్రాన్సిస్ శౌరి అనే పాల వ్యాపారి తో ఆమె నిరంతరం మాట్లాడి నట్లు తేలింది. విచారణ సమయంలో ఫ్రాన్సిస్ కూడా గ్రామంలో కనిపించకపోవడంతో పోలీసులకు అను మానం బలపడింది. ఫ్రాన్సిస్ మృతురాలి కుటుం బానికి రెండు లక్షలు అప్పుగా ఇచ్చి వడ్డీ వసూలు చేసేవాడు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య అనైతిక సంబంధం ఏర్పడింది. అయితే, విశాలి ఇతరులతో కూడా ఫోన్‌లో మాట్లాడుతుందనే అనుమానం పెంచుకున్న ఫ్రాన్సిస్, ఎలాగైనా ఆమెను వదిలించుకోవాలని హత్య చేయాలని పథకం వేశాడు. ఈ నేపథ్యంలో గత నెల 18వ తేదీ డబ్బులు ఇస్తానని నమ్మించి విశాలిని హనుమాన్ జంక్షన్ వద్దకు పిలిపించు కున్నాడు. అక్కడి నుండి ఆమెను బైక్‌పై నూజివీడు మండల పరిధిలోని పల్లెర్ల మూడీ, పోలవరం కాలువ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, చున్నీతో గొంతు బిగించి ఊపిరాడకుండా చేశాడు. ఆపై పెద్ద రాయితో ఛాతిపై బలంగా కొట్టి ప్రాణాలు తీసి శవాన్ని పొదల్లో పడేశాడు.హత్య చేసిన 5 రోజుల తర్వాత 23వ తేదీ మళ్లీ ఘటనా స్థలానికి వెళ్లి శవాన్ని లోతుగా గుంత తవ్వి పూడ్చి పెట్టాడు. ఆమె బట్టలు, వస్తువు లను కాల్చివేశాడు. పోలీసులు, కుటుంబ సభ్యులను తప్పుదోవ పట్టించడానికి, ఆమె బతికే ఉందనే భ్రమ కల్పించడానికి వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ ఆమె ఫోన్ నుండి భర్తకు వాట్సాప్ చాటింగ్ చేయడం, కొన్నిసార్లు ఫోన్ ఎత్తి మాట్లాడకుండా ఉండటం లాంటి నాటకాలు ఆడాడు. చివరగా ఆమె ఫోన్‌ను పగలగొట్టి చెరువులో పడేశాడు. అయితే పోలీసులు ఈనెల 28వ తేదీన హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలో నిందితుడు ఫ్రాన్సిస్‌ను మోటార్ సైకిల్‌తో సహా అదుపు లోకి తీసుకుని విచారించగా నేరాన్ని పూర్తిగా అంగీక రించాడు. నిందితుడు చూపిన సమాధి ప్రదేశానికి పోలీసులు వెళ్లి, నూజివీడు తహసీల్దార్ సమక్షంలో విశాలి శవాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించారు. మహిళ మిస్సింగ్ కేసును సాంకేతిక పరిజ్ఞానంతో ఛేదించి హత్య కేసు గా నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినందుకు త్రీ టౌన్ సీఐ వి. కోటేశ్వరరావు, ఎస్సై పి. రాంబాబు మరియు సిబ్బందిని ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ , డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలను రొయ్య భరోసా కేంద్రాలుగా మార్చాలి...

**- 60 కౌంట్ రొయ్యలకు రూ 300 ధర కల్పిస్తే ఏ విధమైన సబ్సిడీ అవసరం లేదు .. ఎంపీ సత్యనారాయణ...**



విజేత, భీమవరం ; రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలను రొయ్య భరోసా కేంద్రాలుగా మార్చాలని రాజ్యసభసభ్యులు పాక సత్యనారాయణ అన్నారు. గురువారం భీమవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్కెట్లో కిలో మటన్ రూ వెయ్యి ధర పలుకుతుందని, 60 కౌంట్ రొయ్యలకు రూ 300 ధర కల్పిస్తే ప్రభుత్వం నుండి వారికి ఏ విధమైన సబ్సిడీ అవసరం లేదన్నారు. రాష్ట్రంలో ధాన్యం ఎగుమతి కోరుకోవడం కాదని, రొయ్యల ఎగుమతులు కోరుకోవాలన్నారు. ఒక్క ఎకరం రొయ్యల చెరువు సాగు చేసి 60 కౌంట్ రూ 300 లకు తీస్తే రైతులు బంగారు గొలుసులు వేసుకొని తిరగొచ్చ అని అన్నారు. కోళ్లు త్వరిత గతిన పెరగడానికి ఇంజక్షన్లు చేస్తున్నారని, ఈ ఆహారాన్ని తీసుకోవడం వల్ల లివర్, కిడ్నీ, కాలేయం పాడైపోవడంతో పాటుగా క్యాన్సర్ కూడా వస్తుందన్నారు. రొయ్యలలో అన్ని ప్రోటీన్లు ఉన్నాయన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో కోల్డ్ ఉన్న ప్రాంతాలలో ఎక్కువగా రొయ్యలే వాడాలన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి





విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహానాయకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీ వలవల మల్లికార్జున రావు (బాబ్జి) నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాబ్జి నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డిజిటల్ మహానాడు రెండవ రోజును పురస్కరించుకుని ఆయన నియోజకవర్గంలోని 11 క్లస్టర్లను సందర్శించి, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలతో మమేకమయ్యా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బాబ్జి మాట్లాడుతూ, ఎన్టీఆర్ తీసుకువచ్చిన చారిత్రాత్మక సంస్కరణలను గుర్తుచేసుకు న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శతాబ్దాలుగా సాగిన పటేల్, పట్వారి వ్యవస్థకు చరమగీతం పాడింది ఎన్టీఆర్ అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి వారి ఆర్థిక సాధికారతకు పునాది వేశారని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీలో పెద్దపీట వేయడం వల్లే, నేడు ఆయా వర్గాల నుంచి ఎంతో మంది ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో కొనసాగుతున్నార ని స్పష్టం చేశారు. నాడు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నో ప్రజాసంక్షేమ కార్యక్రమాలు నేటికీ ఆదర్శంగా నిలిచి అమలువుతున్నాయన్నారు.వేడుకల్లో భాగంగా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న సీనియర్ నాయకులను, కార్యకర్తలను బాబ్జి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. నిరుపేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తూ తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ విస్తృతస్థాయి సేవా కార్యక్రమా ల్లో పట్టణ, పెంటపాడు, రూరల్ పరిధిలోని పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో పాటు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# హెల్త్, ఫ్యామిలీ వెల్ఫర్ డ్రిస్టిక్ ప్రెసిడెంటుగా నాగేంద్రబాబు



విజేత రామసముద్రం, మండలంలోని చెంబకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషన్ గా పని చేస్తున్న నాగేంద్రభాబు ను డ్రిస్టిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫర్ ప్రెసిడెంటుగా నియమించినట్లు వేణుగోపాల రెడ్డి స్టేట్ ప్రెసిడెంట్ తెలియచేసారు. అనంతరం నాగేంద్ర బాబు మాట్లాడుతూ తనకు ఈ పదవిని అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ తనకు అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటానని, ప్రభుత్వ ఆసుపత్రిల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగస్థుల యూనియన్ సమస్యలు పై తనవంతు పోరాటం చేస్తానని నాగేంద్ర బాబు అన్నారు.

# కొడాలి విజయ్ ని మర్యాదగా కలిసినా వారిలో ఏ.ఈ.ఎల్.సి సంఘాస్తులు మరియు ఏపీ బహుజన జేఏసీ....

- లూధరన్ సంస్థ గ్రౌండ్ జోలికి ప్రభుత్వం రాదు..
- హామీ ఇచ్చిన విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్..



విజేత,భీమవరం ; భీమవరం లూధరన్ హైస్కూల్ గ్రౌండ్ ను దౌర్జన్యంగా భీమవరం మున్సిపల్ వారు ఆక్రమించుకోవాలని చేసిన ప్రయత్నంను అడ్డుకోవాలని యీ రోజు రాష్ట్ర క్రిస్టియన్ వ్యవహారాలు పర్యవేక్షకులు కొడాలి విజయని కలిసి సదరు లూధరన్ విద్యా సంస్థలు చేసిన సేవలు,ఆ సంస్థ గ్రౌండ్ చరిత్ర వివిధ అంశాలు తెలియజేయగా సదరు విజయ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి సమస్య పరిష్కరించ మని కోరగా ఆయన తక్షణమే స్పందించి యీ లూధరన్ సంస్థ గ్రౌండ్ జోలికి ప్రభుత్వం రాదు అని మీరు నిశ్చంతగా ఉండొచ్చు అని సదరు కొడాలి విజయ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ భరోసా ఇచ్చినారు విజయ్ ని మర్యాదగా కలిసినా వారిలో ఏ.ఈ.ఎల్.సి సంఘాస్తులు మరియు ఏపీ బహుజన జేఏసీ సభ్యులు గౌరవ అధ్యక్షులు కాటం స్ఠాన్లీ రాజు ఫౌండర్ తాళ్లూరి మధు, లీగల్ అడ్వైసర్ తులూరి ప్రశాంత్, చిగురుపాటి సందీప్,పిల్లి రవికాంత్ వున్నారు

# మహిళలకు 33 శాతం సీట్లు ప్రతిపాదనపై మాజీ ఎంపీ సీతారామలక్ష్మి హర్షం



విజేత,భీమవరం ; స్త్రీ శక్తి థీమ్ కు అసలైన అర్థం చెప్పేలా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షించదగ్గ విషయమని రాజ్యసభ మాజీ సభ్యురాలు,భీమవ రం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడారు.2026 మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదం పొందడం చాలా గొప్ప విషయమన్నారు.చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ కల్పించడమనేది చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందన్నారు. చట్టసభలో ఆమోదం పొందకపోయిన టిడిపి 33 శాతం ఇస్తానని అన్నందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక ధన్యవాద ములు తెలియజేస్తున్నామని అన్నారు.మహిళలను గౌరవించడం, మహిళలకు అవకాశం కల్పించడం, మహిళలకు ఆత్మస్థైర్యం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,మహిళ అంటే ఒక వ్యక్తి కాదు,ఒక శక్తి, కుటుంబానికి ధైర్యం, సమాజానికి స్ఫూర్తి అని నమ్మింది మన తెలుగుదేశం పార్టీనేనని అన్నారు.మొట్టమొదట మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత టిడిపిదేనని, మొట్టమొదట రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా టిడిపికే దక్కుతుంద న్నారు. మహానాడు విజయవంతం అందరికి కృతజ్ఞతలు మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి తెలుగుదేశం పార్టీ రెండు రోజుల పాటు నిర్వహించిన హైబ్రిడ్ వర్చువల్ మహానాడు 2026 విజయవంతం కావడానికి కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకుల కు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు ప్రజలందరికీ రాజ్యసభ మాజీ సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తోట సీతా రామలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం నా బాధ్యత అంటూ మహానాడు పసుపు జెండాలతో రెపరెపలాడిందన్నారు. కార్యకర్తలే అధినేతలై నేతలే మార్గదర్శులై రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026 ను కనివినీ ఎరుగనీ రీతిలో విజయవంతం చేశారని అన్నారు. మహానాడు విజయవంతానికి కృషి చేసిన క్లస్టర్లు, యూనిట్ బూత్ కన్వీనర్లు కో-కన్వీనర్లు టిడిపి కమిటీల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# శుక్రవారం సందర్బంగా మారేమ్మ తల్లికి విశేష పూజలు



విజేత రామసముద్రం : మండలంలోని పెద్ద కురపల్లె గ్రామ పంచాయతీ తిరుమల రెడ్డి పల్లె గ్రామంలో కొలువైన గ్రామ దేవత మారేమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మ వారికి ప్రీతీమైన శుక్రవారం కావడం తో ఉదయం నుండే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అమ్మ వారికి చేశారు, ఆలయ పూజారి వి.కె రాజు వేద మంత్రోచ్చరణల నడుమ అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పుష్పాలతో అలంకరణ చేసి అమ్మ వారికి కుంకుమ అర్చనలు చేసి మహా మంగళహారతులు సమర్పించి, భక్తులకు అమ్మ వారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాధాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయం వద్ద రాత్రి అమ్మ వారి కీర్తనలు చేసి భజన కార్యక్రమం నిర్వహించారు.

# మహిళను విధుల నుండి తొలగించిన ఫారెస్ట్ అధికారులు




విజేత, శ్రీశైలం ప్రాజెక్టు : సున్నిపెంట ఫారెస్ట్ ఆఫీసులో తొమ్మిది సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న సుకన్య అనే మహిళను ఎలాంటి కారణాలు లేకుండా అధికారులు విధులనుండి తొలగించారంటూ మహిళ ఆవేదన వ్యక్తం. రేంజర్ పరమేశులు, సబ్ డిఎఫ్ఓ, డీఎఫ్ఓ ను ఆ మహిళ కలిసి నన్ను ఎందుకు విధుల నుండి తొలగిస్తున్నారంటూ అడుగగా వారు నేను కాదంటూ ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ ఇక్కడ మాకు ఇష్టం ఉంటే పెట్టుకుంటూ లేకుంటే తీసి పడేస్తాం బెదిరిస్తున్నారు.4 నెలల నుంచి కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. మాకు సంపాదించి పెట్టేవారు ఎవరూ లేరు నేను పని చేస్తే కానీ మాకు పూట గడవదు 9 సంవత్సరాల నుంచి దీన్నే నమ్ముకుని బతుకుతున్నాము ఉన్నత అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తపరిచింది.

## పెద్దనాపల్లి - చిన్నింపేట బీటీ రోడ్డు పనులు పరిశీలించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చొరవతో పెద్దనాపల్లి నుండి చిన్నింపేట వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణ పనులను కాకినాడ జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు,ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి స్వయంగా పరిశీలించారు.రోడ్డు పనుల నాణ్యత,నిర్మాణ వేగం,ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ఆర్&బీ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్&బీ అధికారులు,నాయకులు సుంకర సత్య నారాయణ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


# మహిళ రిజర్వేషన్ చరిత్రాత్మకం. డాక్టర్ రాజ్యలక్ష్మి....





విజేత,భీమవరం; మహానాడు వేదికగా మహిళా రిజర్వేషన్ కు బలమైన పునాది వేసిన తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ సమన్వయ అధ్యక్షులు నారా లోకేష్ లకు పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళలు ధన్యవాదాలు తెలిపారు. భీమవరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా తెలుగు మహిళ సమావేశంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారికత అనేది మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన తెలుగుదేశం పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండా ఏపీ రాష్ట్రంలోని మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం ప్రకటిస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ తెదేపా ఆవిర్భావం తర్వాతే మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించి సామాజికంగానూ రాజకీయంగాను ప్రోత్సహించి నేడు 33 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం ఆనందదాయకమన్నారు. తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ మాట్లాడుతూ విద్య ఉద్యోగాలలో 33% రిజర్వేషన్లు కల్పించి తొలి మహిళా స్పీకర్ ను నియమించి రాష్ట్రానికి డ్వాక్రా సంఘాలను పరిచయం చేసిన ఘనత చంద్రబాబు దక్కుతుందన్నారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఏం.డి షబీనా మాట్లాడుతూ మహిళ సాధికారతే తెదేపా లక్ష్యంమని మహిళలలు ఆర్థికంగా ఎదిగేందుకు 12 లక్షల డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేసి 1.12 కోట్ల మహిళలకు ఉపాధి అవకాశాలను టిడిపి ప్రభుత్వ హయాంలో కల్పించారని వితంతు వృద్ధాప్య పెన్షన్లు పెంపు, శ్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ, పావలా వడ్డీ రుణాలు మంజూరు, మహిళా భద్రతకు పెద్దపీట వేసి రాష్ట్రంలోని ప్రతి కుటుంబం లోని మహిళ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఎద్దు కాంతామని తెలుగు మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమా బేగం దాసాంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త గంధం రాధాకుమారి పట్టణ మహిళా అధ్యక్షురాలు అంబల్లా జోగేశ్వరి పట్టణ మహిళా కార్యదర్శి గుల్లంకి శ్రీలక్ష్మి సోమేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త నక్కరాజు లక్ష్మి తెలుగు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, కూటమి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన : ప్రదాత మండల నేని చరణ్




విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రముఖ ప్రదాత, మండలనేని చరణ్ తేజ ఆయనకు కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్తిపాటి పుల్లారావు నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడని కొనియాడారు.అభివృద్ధి పథంలో చిలకలూరిపేటఈ సందర్భంగా మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ, చిలకలూరిపేట నియోజకవర్గాన్ని ప్రత్తిపాటి పుల్లారావు ఎల్లప్పుడూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని . ఒక విజనరీ లీడర్‌గా నియోజకవర్గ రూపురేఖలు మార్చడంలో ఆయన పాత్ర అమోఘమని, నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే గొప్ప వ్యక్తిత్వం ప్రత్తిపాటి పుల్లారావు దని చరణ్ తేజ కొనియాడారు. సామాన్యుడి కష్టాన్ని సైతం తన కష్టంగా భావించి తక్షణమే స్పందించే గుణం ఆయనకు మాత్రమే సాధ్యమని చెప్పారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షనియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసేందుకు, ప్రజా సమస్యలపై మరింత పట్టుదలతో పోరాడేందుకు ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని చరణ్ తేజ ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ, మరోసారి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనె ప్రజలకు సంక్షేమ పథకాలు

- **సంక్షేమ పథకాలకు గురించి బిఆర్ఎస్ నాయకులు ప్రజలను అడిగి తెలుసుకోవాలి**
- **గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డ్ అయినా ఇచ్చిందా**
- **కనీసం రేషన్ కార్డుల పేరు మార్పు అయినా చేసిందా...**
- **దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా...**
- **కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు..**
- **ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
- **ఎవరి ప్రభుత్వం హాయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయో చర్చకు సిద్ధమా**
- **కాంగ్రెస్ పార్టీ నాయకుడు గద్దగూటి మహేందర్ముదిరాజ్**



విజేత మహేశ్వరం : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి హామీల నెరవేర్చలేకపోయిందని అందుకే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజలకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్, పేదోటి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రేషన్ కార్డులో పేరు మార్పు, వృద్ధాప్య పింఛన్లు, వితంతువు పెన్షన్, రైతులకు రుణమాఫీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గత ప్రభుత్వం పేదలను నమ్మించి మోసం చేసిందని దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మోసం చేయలేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసినందుకే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించారని ఆయన గుర్తు చేశారు. కానీ ఇప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సంక్షేమ పథకాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. మహేశ్వరంలో ఏ కాలనీలోనైనా ప్రజలకు సంక్షేమ పథకాల వస్తున్నాయో లేవో తెలుసుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కోసం నిరుద్ర కృషి చేస్తుందని ప్రజా సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణ వాస్తవం లేదని ప్రజలే ప్రభుత్వానికి అండగా ఉన్నారని వారికి సంక్షేమ పథకాల గురించి తెలియకపోతే ప్రజలను అడిగి తెలుసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజలకు తెలియాలని డబ్బు చప్పుడు ద్వారా తెలియజేస్తూ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వస్తున్నాయని తెలుసుకొని మరి సంక్షేమ పథకాలు అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలుసుకోవాలని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన అన్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.